TEL: T/TG/ 2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు    తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

పబ్లిషర్: హైదరాబాద్    సంపుటి : 01    సంచిక : 111    శనివారం14-12-2024    పేజీలు : 5    వెల :4/-

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

# అల్లు అర్జున్‌కు భారీ ఊరట...



- సంధ్య థియేటర్ ఘటనలో హైకోర్టు మధ్యంతర బెయిల్
- సంధ్య థియేటర్ దుర్ఘటనలో అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేసిన చిక్కడపల్లి పోలీసులు
- హైకోర్టులో క్వాష్ పిటిషన్‌పై సుదీర్ఘ వాదనలు
- క్వాష్ పిటిషన్‌లోనే మధ్యంతర బెయిల్ ఇవ్వాలన్న న్యాయవాది
- ఇరువైపుల వాదనలు విన్న హైకోర్టు
- నాలుగు వారాల మధ్యంతర బెయిల్ మంజూరు

**హైదరాబాద్:** సినీ నటుడు అల్లు అర్జున్‌కు తెలంగాణ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. అతనికి కోర్టు 4 వారాల మధ్యంతర బెయిల్ ఇచ్చింది. సంధ్య థియేటర్ ఘటనలో సినీ నటుడు అల్లు అర్జున్‌ను చిక్కడపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. అతనికి గాంధీ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం నాంపల్లి కోర్టులో హాజరుపరిచారు. నాంపల్లి కోర్టు నటుడికి 14 రోజుల రిమాండ్ విధించింది. మరోవైపు, తనపై చిక్కడపల్లిలో నమోదైన కేసును కొట్టివేయాలంటూ అల్లు అర్జున్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై హైకోర్టులో వాదనలు జరిగాయి. క్వాష్ పిటిషన్ అత్యవసరమేమీ కాదని ప్రభుత్వం తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. దీంతో క్వాష్ పిటిషన్‌లోనే మధ్యంతర బెయిల్ ఇవ్వాలని అల్లు అర్జున్ తరఫు న్యాయవాది నిరంజన్ రెడ్డి హైకోర్టును కోరారు.

సుదీర్ఘ వాదనల అనంతరం అల్లు అర్జున్‌కు హైకోర్టు నాలుగు వారాల మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. జైలు సూపరింటెండెంట్‌కు రూ.50 వేల సొంత పూచీకత్తు సమర్పించాలని ఆదేశించింది. అర్ణబ్ గోస్వామి కేసులో బాంబే కోర్టు తీర్పు ఆధారంగా హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. రెగ్యులర్ బెయిల్ కోసం నాంపల్లి కోర్టును ఆశ్రయించాలని సూచించింది. అంతేగాకుండా, ఈ కేసులో సంధ్యా థియేటర్ యాజమాన్యానికి కూడా ఇదే తీర్పు వర్తిస్తుందని హైకోర్టు స్పష్టం చేసింది.

**అల్లు అర్జున్ వ్యక్తిగత స్వేచ్ఛను హరించడమే: న్యాయవాది**

అల్లు అర్జున్ ప్రతిసారి తన సినిమా విడుదల రోజు థియేటర్‌కు వెళతారని ఆయన తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఇప్పుడు కూడా సంధ్య థియేటర్ యాజమాన్యం, నిర్మాత, పోలీసులకు సమాచారం ఇచ్చారని తెలిపారు. అల్లు అర్జున్ థియేటర్ మొదటి అంతస్తులో కూర్చున్నారని హైకోర్టుకు తెలిపారు. అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేయడమంటే వ్యక్తిగత స్వేచ్ఛను హరించడమే అన్నారు. అతనిని అరెస్ట్ చేసినందున మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కోర్టును కోరారు. పోలీసులకు సమాచారం ఇచ్చినప్పటికీ తగిన భద్రత ఇవ్వలేదన్నారు. అక్కడున్న పోలీసులు కూడా అల్లు అర్జున్‌ను చూసేందుకే ఆసక్తి

మిగతా 2లో



# అందరికీ సంక్షేమం... అదే స్వర్ణాంధ్ర విజన్

- ప్రతి ఇంటిలో ఓ పారిశ్రామికవేత్త రావాలి
- ప్రపంచంలోనే తెలుగుజాతి నెంబర్ వన్
- విద్యార్థులతో ముఖాముఖి

**విజయవాడ:** అందరికీ ఆరోగ్యం, సంపద, సంతోషం ఇవ్వటమే స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యమని ఏపీ సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. పేదరికం లేని సమాజం అనేది మంత్రంగా మారాలని, ఆర్థిక అసమానతలు తగ్గించటమే ధ్యేయమన్నారు. విజయవాడ ఇందిరా గాంధీ స్టేడియంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర విజన్-2047 డాక్యుమెంటును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు, ముఖ్య అధికారులు పాల్గొన్నారు. పెద్దఎత్తున నిర్వహించే ఈ కార్యక్రమానికి కృష్ణా, గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల నుంచి దాదాపు 25 వేల మంది హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, ప్రభుత్వం, ప్రజలు, ప్రైవేటు భాగస్వామ్యంతో (పీ4 విధానంలో) పేదరిక నిర్మూలన చేయాలని సూచించారు. నాడు విజన్ 2020 సంకల్పంలో భాగంగా ప్రతి ఇంటి నుంచీ ఓ ఐటీ ఉద్యోగి తయారయ్యాడని, విజన్ 2047లో భాగంగా ఇప్పుడు ప్రతి ఇంటి నుంచి ఓ పారిశ్రామికవేత్త తయారు కావాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరికీ ఉద్యోగ, ఉపాధి కల్పనే రెండో సూత్రమని తెలిపారు. ఇందులో భాగంగా పరిశ్రమలు ఏర్పాటును ప్రోత్సహిస్తూ నాణ్యత కలిగిన ఉద్యోగాలిప్పించే దిశగా కృషి చేస్తున్నామన్నారు. ప్రపంచంలో తగ్గుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని రాష్ట్రంలో జనాభా హెచ్చు తగ్గులను సమన్వయం చేయటాన్ని ఉద్యమంగా చేపట్టాలని సూచించారు. నైపుణ శిక్షణ ఇప్పించి, మానవవనరుల అభివృద్ధి చేయటం మూడో సూత్రంలో ప్రధానమని తెలిపారు. తాగడానికి, వ్యవసాయానికి, పరిశ్రమలకు అవసరమైన నీటిని అందిస్తూ, నీటిభద్రతకు ప్రాధాన్యమివ్వాలనే నాలుగో సూత్రంతో కరవు రహిత ఆంధ్రప్రదేశ్కు శ్రీకారం చుడుతున్నామని వెల్లడించారు. రైతుకు వ్యవసాయ ఖర్చులు తగ్గించి సాంకేతికత పెంచి, గౌరవంగా జీవించేలా చేసేందుకు వ్యవసాయానికి సాంకేతికతను అనుసంధానిస్తూ ఆరో

మిగతా 2లో



# పార్లమెంట్‌లో జమిలీ బిల్లు

- విప్ జారీ చేసిన అధికార, విపక్ష పార్టీలు

**న్యూఢిల్లీ :** వన్ నేషన్- వన్ ఎలక్షన్‌పై కీలక ముందడుగు పడింది. అన్ని రాష్ట్రాల అసెంబ్లీ, లోక్‌సభ స్థానాలతో పాటు స్థానిక సంస్థలకూ ఒకేసారి ఎన్నికలను నిర్వహించడానికి ఉద్దేశించిన ఈ ఎన్నికల ముసాయిదా బిల్లుకు కేంద్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. దీనికి సంబంధించిన ప్రతిపాదనలపై కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఇదే ముసాయిదా బిల్లును ప్రస్తుత పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో సభలో ప్రవేశ పెట్టబోతోంది. కేంద్ర కేబినెట్ ఆమోదం పొందిన నేపథ్యంలో దీన్ని సభలో టేబుల్ చేయడానికి లైన్ క్లియర్ అయింది. ఈ బిల్లును పార్లమెంట్ ఉభయ సభల్లో ప్రవేశపెట్టిన అనంతరం జాయింట్ పార్లమెంట్ కమిటీకి పంపించే అవకాశం ఉన్నట్లు చెబుతున్నారు.

దీనిపై ప్రత్యేకంగా అధికార, ప్రతిపక్ష సభ్యులతో కూడిన ఓ జేపీసీని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. జమిలి ఎన్నికల బిల్లులో ఏవైనా సవరణలు ఉంటే ఈ కమిటీ ఇచ్చే సూచనలు, సలహాలకు అనుగుణంగా మార్పులు చేర్పులు చేస్తుంది. వన్ నేషన్ వన్ ఎలక్షన్ అమలులోకి 2027 ఫిబ్రవరిలో దేశవ్యాప్తంగా ఒకేసారి అన్ని రాష్ట్రాల అసెంబ్లీలు, లోక్‌సభకు ఎన్నికలు జరగడం

మిగతా 2లో

# ప్రతిపక్షాల దుష్ప్రచారాన్ని ఎండగట్టాలి.. మంత్రి సీతక్క

**బాసర:** ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని ఎక్కడికక్కడ గ్రామాల్లో ఎండగట్టాలని మంత్రి సీతక్క కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా ఇన్చార్జి మంత్రి ధనసరి అనసూయ సీతక్క జిల్లా పర్యటనలో భాగంగా బాసరలోని జీఎస్ గార్డెన్ లో కార్యకర్తల సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. జిల్లాకు చేరుకున్న ఇంచార్జ్ మంత్రి సీతక్కను మాజీ ఎమ్మెల్యేలు విఠల్ రెడ్డి, నారాయణరావు పటేల్ ఘన స్వాగతం పలికారు.రైతు భరోసాను ప్రభుత్వం తప్పక అందిస్తుందని, ప్రతిపక్ష పార్టీలు కావాలని రైతు భరోసాపై దుష్ప్రచారాన్ని చేపడుతున్నాయని రైతులు నమ్మొద్దన్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు చేస్తున్న దుష్ట ప్రచారాన్ని కార్యకర్తలు ఎక్కడికక్కడ ఎండగట్టాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసిన అంశాన్ని విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, వరి రైతులకు అందిస్తున్న 500 రూపాయల బోనస్, 200 యూనిట్ల కరెంటు మాఫీ,

మిగతా 2లో



# ఒక యోగిలా ఉన్నారు.. ఆయనను చూస్తుంటే చేతులెత్తి నమస్కరించాలనిపిస్తోంది

- మంత్రి పయ్యావుల

- విజయవాడలో స్వర్ణాంధ్ర విజన్-2047 కార్యక్రమం
- హాజరైన పయ్యావుల కేశవ్
- ముఖ్యమంత్రి చంద్రబాబుపై ప్రశంసల వర్షం





# బతుకమ్మను అవమానించారు..

- మంత్రులపై చర్యలు తీసుకోండి.. ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్:** బతుకమ్మని అవమానించేలా మాట్లాడిన మంత్రులపై ఏం చర్యలు తీసుకుం టారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు ఎమ్మెల్సీ కవిత. కాంగ్రెస్ ఆవిష్కరించిన తెలంగాణ తల్లి విగ్రహంలో బతుకమ్మను మాయచేసిన విషయంపై తాము ప్రశ్నిస్తే పలువురు మంత్రులు ఏకంగా బతుకమ్మనే అవమానిస్తూ

మిగతా 2లో

# కొత్త సంవత్సరం వేడుకలు..

## నగరంలో పోలీసుల కఠిన ఆంక్షలు

- వేడుకల సందర్భంగా మార్గదర్శకాలు విడుదల చేసిన పోలీసులు
- ఆంక్షలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
- మైనర్లకు బార్లు, పబ్‌లలో నో ఎంట్రీ
- రాత్రి పది దాటితో లౌడ్ స్పీకర్లు ఆఫ్ చేయాల్సిందే
- డ్రంకెన్ డ్రైవ్‌లో దొరికితే రూ. 10 వేల జరిమానా





# చంద్రబాబుకు ఇదంతా అవసరమా అనిపిస్తుంది

- పవన్ కల్యాణ్

- విజయవాడలో విజన్-2047 డాక్యుమెంట్ ఆవిష్కరణ
- హాజరైన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- చంద్రబాబు నాయకత్వ సామర్థ్యం అమోఘం అని కితాబు

**విజయవాడ:** విజయవాడలో స్వర్ణాంధ్ర విజన్-2047 డాక్యుమెంట్ ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా పాల్గొన్నారు. విజన్ డాక్యుమెంట్ పై సంతకం చేసిన అనంతరం పవన్ ప్రసంగించారు. రాష్ట్రాన్ని ముందుకు నడిపించే ఈ స్వర్ణాంధ్ర విజన్-2047 డాక్యుమెంట్ విడుదల కార్యక్రమంలో భాగస్వామం కావడం తనకెంతో ఆనందం కలిగిస్తోందని పవన్ అన్నారు. యువకుడిగా ఉన్నప్పుడు ఎంతో సాధించాలని ఉండేదని, చాలా నేర్చుకోవాలనిపించేదని తెలిపారు. ఒక పది ఇరవై ఏళ్ల తర్వాత నువ్వు ఎలా ఉండాలనేది ముందుగా రాసిపెట్టుకోవాలని ఓ పుస్తకంలో చూశానని పవన్ వెల్లడించారు. ఒక పెద్ద నటుడ్ని

మిగతా 2లో

# కొత్త సంవత్సరం వేడుకలు..
# నగరంలో పోలీసుల కఠిన ఆంక్షలు

**హైదరాబాద్ :** ఇంకొద్ది రోజుల్లో కొత్త ఏడాదిలోకి అడుగు పెట్టబోతున్నాం. న్యూ ఇయర్‌కు గ్రాండ్‌గా వెల్‌కమ్ చెప్పడానికి ఇప్పటి నుంచే హైదరాబాద్ ముస్తాబవుతోంది. వేడుకల కోసం సిద్ధమౌతోంది. ఇప్పటికే ఈ దిశగా ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థలు ఆఫర్లను సైతం ప్రకటించాయి కూడా. ఈ పరిస్థితుల మధ్య హైదరాబాద్ నగర పోలీసులు కఠిన ఆంక్షలను అమలులోకి తీసుకుని రానున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, ఉద్రిక్త పరిస్థితులకు తావు ఇవ్వకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టనున్నారు. మాదక ద్రవ్యాలు, విచ్చలవిడిగా మద్యం సేవించడాన్ని అరికట్టే దిశగా అడుగులు వేయనున్నారు.
దీనికి సంబంధించిన వివరాలను హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ వెల్లడించారు. పబ్బులు, స్టార్ హోటళ్లు, బార్లపై నిఘా ఉంచుతామని అన్నారు. కొత్త ఏడాది వేడుకల పేరుతో నిబంధనలను అతిక్రమిస్తే ఏ మాత్రం ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఎవ్వరినీ వదిలిపెట్టే ప్రసక్తే ఉండబోదని తేల్చిచెప్పారు. నగర వ్యాప్తంగా షీ టీమ్స్ అందుబాటులో ఉంటాయని సీవీ ఆనంద్ తెలిపారు. ప్రత్యేక నిఘా మహిళలు, యువతులు, చిన్న పిల్లల పట్ల అసభ్యంగా ప్రవర్తించితే భారత్ న్యాయ సంహితలోని పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తామని అన్నారు. న్యూఇయర్ సెలబ్రేషన్స్ పేరుతో అశ్లీల, అసభ్యకర నృత్యాలకు పాల్పడకూడదని, వాటిని నిషేధించామని సీవీ ఆనంద్ చెప్పారు. అవుట్ డోర్‌లో రాత్రి 10 గంటల తరువాత లౌడ్ స్పీకర్ల వినియోగంపైనా నిషేధం ఉంటుందని పేర్కొన్నారు. పబ్‌లు, బార్లలో మైనర్లకు అనుమతి లేదని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తే 10,000 రూపాయల జరిమానాతో పాటు ఆరు నెలల పాటు జైలు శిక్షను ఎదుర్కొనాల్సి ఉంటుందని చెప్పారు. బంధు మిత్రులు కొత్త ఏడాది వేడుకలను నిర్వహించాలనుకుంటే పోలీసుల అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని సీవీ ఆనంద్ పేర్కొన్నారు. దీనికోసం 15 రోజుల ముందే దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు.
వేడుకలను నిర్వహించదలిచిన ప్రదేశంలో సీసీ కెమెరాలు తప్పనిసరి అని అన్నారు. రాత్రి ఒంటిగంట వరకు ఇండోర్ వేడుకలను నిర్వహించుకోవచ్చని, శబ్దం 45 డెసిబల్స్‌కు మించకూడదని చెప్పారు. నగరవ్యాప్తంగా ఉన్న 3- స్టార్, 5- స్టార్ హోటళ్ల యజమానులు విధిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాల్సి ఉందేనని, దీనికి సంబంధించిన ఫుటేజీని భద్రపర్చాల్సి ఉంటుందని సీవీ ఆనంద్ అన్నారు. మద్యం సేవించిన వాళ్లు డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకుండా నిరోధించాల్సిన బాధ్యత న్యూఇయర్ ఈవెంట్ల నిర్వాహకులదేనని, వారి కోసం సొంత వాహనాలు లేదా క్యాబ్‌లను అందుబాటులో ఉంచాలని చెప్పారు.

# ఒక యోగిలా ఉన్నారు... ఆయనను చూస్తుంటే
# చేతులెత్తి నమస్కరించాలనిపిస్తోంది: మంత్రి పయ్యావుల

**విజయవాడ:** విజయవాడ ఇందిరా గాంధీ స్టేడియంలో ఇవాళ స్వర్ణాంధ్ర విజన్-2047 కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, రాష్ట్ర ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, విద్యా, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో విజన్-2047 డాక్యుమెంట్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల ప్రసంగిస్తూ... ఈ రోజు ఎంతో చారిత్రాత్మక దినం అని వెల్లడించారు. రాష్ట్ర భవిష్యత్ ను నిర్దేశించే విజన్ డాక్యుమెంట్ ను ఆవిష్కరించుకున్నామని, ఇందులో మనందరం భాగస్వాములం కావడం అదృష్టంగా భావించాలని తెలిపారు.
"ఇవాళ చంద్రబాబు ఆవిష్కరించిన డాక్యుమెంట్ ఏదైతే ఉందో, అది కన్సల్టెంట్లు తయారు చేసిన పుస్తకం కాదు. దీనివెనుక చంద్రబాబు రాత్రింబవళ్లు పడిన శ్రమ ఉంది. సచివాలయంలో గంటల తరబడి ఉంటూ, భోజనం కూడా చేయకుండా, శాఖలవారీగా... ప్రజలకు ఏం కావాలన్నదానిపై ఆయన తన ఆలోచనలను విజన్ డాక్యుమెంట్ రూపంలో తీసుకువచ్చారు. చంద్రబాబు ఆలోచనలకు ప్రతిరూపమే ఈ విజన్ డాక్యుమెంట్-2047.
దేశంలో విజన్ డాక్యుమెంట్లకు మూల పురుషుడు ఎవరంటే మన ముఖ్యమంత్రి చంద్రబాబే. 1994లో ముఖ్యమంత్రి కాగానే విజన్-2020 డాక్యుమెంట్ తయారు చేస్తే, అప్పటి ప్రతిపక్ష నేతలు ఎంతో అపహాస్యం చేశారు. ఆనాడు ఐటీ విప్లవం అందిపుచ్చుకోవడానికి ఇంటర్నెట్ కావాలి అంటే... ఇంటర్నెట్ కాదు పంపు సెట్ కావాలన్నారు. ఇవాళ ఆ పంపు సెట్ నే ఇంటర్నెట్ ద్వారా నడిపే దశకు మనం చేరుకున్నామంటే అందుకు కారణం చంద్రబాబు.
ఈ విజన్ డాక్యుమెంట్ అంటే ఏ కంప్యూటరో కాదు... కాడి పట్టిన రైతన్నకు ఏం కావాలి? పొలంలో పనిచేసే కూలీకి ఏం కావాలి? వారి పిల్లలకు ఏం కావాలి, వారు భవిష్యత్తులో ఉన్నత స్థానానికి ఎలా ఎదగాలి అనేది ఆలోచన చేసేదే ఈ విజన్ డాక్యుమెంట్-2047. ఐటీ విప్లవాన్ని అందిపుచ్చుకోవాలని నాడు విజన్-2020లో పేర్కొంటే చాలామంది నవ్వారు. కానీ ఇవాళ దాని ఫలితాలు చూస్తున్నాం. ఆనాడు కేవలం 10 ఇంజినీరింగ్ కాలేజీలు ఉంటే, విజన్-2020 అనంతరం వాటి సంఖ్య 250కి పెరిగింది. అందులో చదువుకున్న పిల్లలు ఐటీ రంగంలో ప్రపంచవ్యాప్తంగా ఉపాధి పొందుతున్నారంటే అదీ విజన్ డాక్యుమెంట్. అమెరికాలో అత్యంత అధికంగా సంపాదించేవాళ్లు ఎవరంటే... మన తెలుగు పిల్లలే... అందుకు కారణం చంద్రబాబు విజన్-2020.
ఆ విజన్ కు ప్రబల తార్కాణం హైదరాబాద్ రూపంలో మన కళ్ల ముందే ఉంది. దాని మీద కూడా అనేక భాష్యాలు చెప్పారు. నిజాం కట్టిన హైదరాబాద్ ను చూశాం... బ్రిటీష్ వాళ్లు ఏర్పరచిన సికింద్రాబాద్ ను చూశాం.... మన కళ్ల ముందు చంద్రబాబు తీసుకువచ్చిన సైబరాబాద్ ను ఇవాళ చూస్తున్నాం.... ఆ సైబరాబాద్ ఇచ్చిన లక్షల ఉద్యోగాలను కూడా చూస్తున్నాం... ఆ లక్షల ఉద్యోగాలతో బాగుపడిన మన కుటుంబాలను కూడా చూస్తున్నాం... అదీ విజన్ అంటే... అదీ నాయకత్వం అంటే!
పరిపాలన అంటే ప్రజావేదికలను కుప్పకూల్చడం కాదు... పారిశ్రామికవేత్తలను తరిమేయడం కాదు... జల వనరుల ప్రాజెక్టులను నిలిపేయడం కాదు, రహదారులను గుంతలమయంగా చేయడం కాదు, పేదలను పట్టించుకోకపోవడం కాదు... అన్ని వర్గాలను అభివృద్ధి దిశగా నడిపించడమే నాయకత్వం.
హైదరాబాద్ ఇవాళ ఒక విశ్వనగరంగా ఎదిగింది. ఆ నగర భవిష్యత్ ను తీర్చిదిద్దిన చంద్రబాబు మాత్రం ఒక యోగి లాగా నిర్లిప్తంగా తన పని తాను చేసుకుపోతున్నారు. ఈ రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేయాలని కలలు కంటున్నారు. లక్ష్యం దిశగా అడుగులు వేస్తున్న ఆ నాయకుడిని చూస్తుంటే చేతులెత్తి నమస్కారం చేయాలనిపిస్తుంది. మనందరం ఏడింటికి లేచి, పనులు చూసుకుని మళ్లీ రాత్రి తొమ్మిదింటికో, పదింటికో టీవీ చూసి పడుకుంటే... ఒక్క మనిషి మాత్రం ఈ రాష్ట్రం కోసం పనిచేస్తూనే ఉంటాడు. ఎన్నోసార్లు ఆయన సెక్రటేరియట్ లోనే రాత్రి భోజనం చేశారు. ఎవరి కోసం ఇదంతా! ఈ జీవితం అనేది ప్రజలకే అంకితం అని చంద్రబాబు నిశ్చయించుకున్నారు" అంటూ పయ్యావుల వివరించారు.

# అల్లు అర్జున్ భారీ ఊరట



చూపించారన్నారు. ఓ థియేటర్‌లో జరిగిన దుర్ఘటన స్టార్ హీరో అరెస్ట్ దాకా వస్తుందని ఊహించలేదెవరూ..! సూపర్‌డూపర్ హిట్ జోష్‌లో ఉన్న పుష్ప ఇంటి తలుపలు తట్టారు హైదరాబాద్ పోలీసులు. యువ్వార్ అండర్ అరెస్ట్ అంటూ ఏకంగా పోలీసు స్టేషన్‌కు తరలించారు. వైద్యపరీక్షల తర్వాత మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచటంతో రెండు వారాల రిమాండ్ విధించింది న్యాయస్థానం. అనంతరం నాటకీయ పరిణామాలతో హైకోర్టులో క్వాష్ పిటిషన్ వేయడం, ఆ తర్వాత మధ్యంతర బెయిల్ పిటిషన్ చకచకా జరిగిపోయాయి.
చివరికి హీరో రేంజ్‌లోనే వెంటనే అల్లు అర్జున్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తూ రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం తీర్పు వెలువరించింది. పుష్ప సిన్మాతో వరల్డ్ వైడ్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న అల్లు అర్జున్ అరెస్ట్ అయ్యారన్న వార్తతో దేశమంతా షాక్.పుష్ప-2 రిలీజ్ సందర్భంగా హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సంధ్య థియేటర్ దగ్గర జరిగిన తొక్కిసలాట ఘటనలో ఓ మహిళ ప్రాణాలు కోల్పోయింది. ఆమె కొడుకులు ఇద్దరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ కేసుతో సంబంధం ఉందంటూ హీరో అల్లు అర్జున్‌ని అరెస్ట్ చేశారు చిక్కడపల్లి పోలీసులు.
వారంలో వెయ్యి కోట్ల రూపాయల కలెక్షన్స్‌తో రికార్డులన్నీ బ్రేక్ చేస్తోంది పుష్ప2. ఈ సందర్భంగా ఢిల్లీలో ఏర్పాటు చేసిన థాంక్యూ ఇండియా మీట్‌లో పాల్గొని హైదరాబాద్‌కి తిరిగి రాగానే అరెస్టయ్యారు పుష్పరాజ్. డిసెంబర్ 4వ తేదీన పుష్ప-2 ప్రీమియర్ షో సందర్భంగా అల్లు అర్జున్ సంధ్య థియేటర్‌కు వచ్చినప్పుడు అభిమానులు పోటెత్తారు.
తొక్కిసలాటలో ఓ మహిళ ప్రాణాలు కోల్పోగా బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటనకు సంబంధించి బీఎన్ఎస్ 105, 118(1) రెడ్ విత్ 3/5 %దీచీూ% సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన పోలీసులు అల్లు అర్జున్‌ని ఏ11గా చేర్చారు.అల్లు అర్జున్ థియేటర్‌కు వచ్చినప్పుడు భద్రతాపరంగా జాగ్రత్తలు తీసుకోనందుకు థియేటర్ యాజమాన్యంపై కూడా వివిధ సెక్షన్ల కింద చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేసి ముగ్గురిని అరెస్టు చేశారు. తనపై పోలీసులు నమోదు చేసిన కేసును కొట్టి వేయాలని కోరుతూ.. అల్లు అర్జున్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దానిపై విచారణకు ముందే పోలీసులు అల్లు అర్జున్‌ని అరెస్ట్ చేసి నాంపల్లి కోర్టుకు తరలించారు. హీరో వచ్చినా థియేటర్ యాజమాన్యం పోలీసులకు సమాచారం ఇవ్వలేదని, ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోలేదనేది పోలీసుల వెర్షన్. అయితే తాను రావడం వల్లే ఈ ప్రమాదం జరిగిందనడం అవాస్తవమంటున్నారు అల్లు అర్జున్. సినిమా విడుదలైనప్పుడు థియేటర్‌కు వెళ్లడం సహజమేనని, కానీ ఇలాంటి సంఘటన జరుగుతుందని తాను ఊహించలేదని ఆయన స్టేట్మెంట్ ఇచ్చారు.తొక్కిసలాట ఘటనపై కేసు నమోదు కాగానే జరిగిన ఘటనపై విచారం వ్యక్తం చేశారు బన్నీ. మృతురాలి కుటుంబానికి 25 లక్షల రూపాయల ఆర్థిక సాయం కూడా ప్రకటించారు. తొక్కిసలాట ఘటనలో కొందరి అరెస్ట్‌తో హైకోర్టులో క్వాష్ పిటిషన్ వేశారు. అయితే ఢిల్లీ సక్సెస్ మీట్ నుంచి తిరిగి రాగానే పోలీసులు అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేశారు.
అరెస్ట్ సందర్భంగా బన్నీ ఇంటి దగ్గర హైడ్రామా చోటుచేసుకుంది. తండ్రిని కారు నుంచి దించేసి పోలీసులతో వెళ్లిపోయారు అల్లు అర్జున్. అల్లు అర్జున్ అరెస్ట్‌పై న్యాయస్థానంలో సుదీర్ఘ వాదనలు జరిగాయి. హైకోర్టులో క్వాష్ పిటిషన్ విచారణలో ఉందని, అల్లు అర్జున్‌కి కనీసం నోటీసు కూడా ఇవ్వలేదని వాదించారు ఆయన తరుపు లాయర్లు. వాదోపవాదాల తర్వాత నాంపల్లి కోర్టు అల్లు అర్జున్‌కి రెండు వారాల రిమాండ్ విధించింది. దీంతో ఆయన్ని చంచల్‌గూడ జైలుకు తరలించారు.వారం రోజులుగా వరల్డ్ వైడ్ ప్రభంజనం సృష్టిస్తోంది పుష్ప2 సిన్మా. నార్త్‌లో కూడా కలెక్షన్ల దుమ్మురేగుతోంది. ఈ సమయంలో సక్సెస్ మీట్లలో పాల్గొంటున్న హీరో అరెస్ట్ వార్త దేశమంతా చర్చనీయాంశమైంది. హీరో అరెస్ట్ సంచలనం సృష్టించటంతో.. సీఎం రేవంత్‌రెడ్డి దీనిపై స్పందించారు. చట్టం తన పనితానుచేసుకుపోతుందన్న సీఎం.. ఇందులో తన జోక్యమేమీ ఉండదన్నారు. చట్టం ముందు అందరూ సమానులేనని రేవంత్‌రెడ్డి స్పందించారు.
అయితే విపక్ష పార్టీల స్పందన మరోలా ఉంది. అల్లు అర్జున్ అరెస్ట్‌ను బీఆర్ఎస్, బీజేపీ ఖండించాయి. జాతీయ పురస్కారం అందుకున్న అల్లు అర్జున్‌ని అరెస్ట్ చేయడం.. పాలకుల అభద్రతా భావానికి పరాకాష్టన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు. అల్లు అర్జున్ అరెస్ట్ సందర్భంగా పోలీసులు వ్యవహరించిన తీరును కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తప్పుపట్టారు. ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి సైతం అల్లు అర్జున్ అరెస్ట్‌ని ఖండించారు. వీరికి తోడు సినీ ప్రముఖులు అల్లు అర్జున్ అరెస్ట్‌ను తీవ్రంగా ఖండించారు.
థియేటర్‌లో తొక్కిసలాటకు హీరో కారణమెలా అవుతారన్న చర్చ మొదలైంది. భద్రతాపరమైన వైఫల్యాలకు నటీనటులను బాధ్యులనెలా చేస్తారని సంధ్య థియేటర్ ఘటనపై పరోక్షంగా స్పందించారు బాలీవుడ్ నటుడు వరుణ్‌ధావన్. అసలా ప్రీమియర్‌కి అనుమతి ఉందా? అల్లు అర్జున్ థియేటర్‌కి వస్తున్నట్లు పోలీసులకు సమాచారం ఉందా అన్నదానిపై భిన్నవాదనలు నడుస్తున్నాయి. తాము పోలీసులకు ముందే లేఖ రాశామని థియేటర్ యాజమాన్యం చెబుతుంటే, పోలీసులు పర్మిషన్ ఇవ్వలేదన్నారు
జీపీ. అర్జున్ థియేటర్‌కి వస్తున్నట్లు పోలీసులకు సమాచారం ఉందని ఆయన లాయర్లు వాదిస్తే.. హీరో హీరోయిన్లని పిలవొద్దని థియేటర్ యాజమాన్యానికి పోలీసులు ముందే చెప్పారని జీపీ వాదించారు. అదీ కాక థియేటర్‌కు ఓపెన్ టాప్ వాహనంలో ర్యాలీ రావడంతోనే తొక్కిసలాట జరినట్లు కోర్టుకు నివేదించారు. అరెస్ట్ గురించి తెలియగానే చిరంజీవి దంపతులతో పాటు మెగాస్టార్ సోదరుడు నాగబాబు అల్లు అర్జున్ ఇంటికి వెళ్లారు. సినీరంగ ప్రముఖులు, అభిమానులు కోర్టు దగ్గరికి తరలివచ్చారు.
అల్లు అర్జున్‌పై నాన్‌బెయిలబుల్ కేసు పెట్టడంపై అభిమానుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. నేరం రుజువైతే బీఎన్ఎస్ 105 సెక్షన్ కింద ఒక వ్యక్తి మరణానికి పరోక్షంగా కారణమైతే.. 5 నుంచి పదేళ్లు జైలు శిక్ష పడే అవకాశం ఉంది. %దీచీూ% 118 (1) కింద ఏడాది నుంచి పదేళ్ల పాటు జైలు పడే అవకాశం ఉంది. తొలిసారి టాలీవుడ్ అగ్రహీరో అరెస్ట్ కావడం తెలుగురాష్ట్రాలనే కాదు యావత్‌దేశాన్నీ కుదిపేస్తోంది.
సిన్మా ఫంక్షన్ జరిగితే, ప్రముఖ హీరో హీరోయిన్లు వస్తున్నారంటే జనం సహజంగానే పోటెత్తుతారు. చాలావరకు ఫంక్షన్లు సాఫీగానే జరిగినా.. అభిమానుల అత్యుత్సాహంతోనో, జనసమ్మర్ధంతో కొన్నిచోట్ల పరిస్థితి అదుపుతప్పుతుంది. తెలుగు రాష్ట్రాల్లో ఇలాంటి ఘటనలు గతంలోనూ కొన్ని జరిగాయి. అభిమానులు పరిమితికి మించి రావటంతో నోవాటెల్‌లో దేవర సిన్మా ఈవెంట్‌ని గతానుభవాలతో రద్దు చేయాల్సి వచ్చింది. గతేడాది జనవరిలో మెగాస్టార్ చిరంజీవి నటించిన వాల్తేరు వీరయ్య విజయోత్సవ వేడుకలను హనుమకొండ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో నిర్వహించారు. గేట్ ఓపెన్ చేయగానే అభిమానులు దూసుకురావటంతో తొక్కిసలాట జరిగి కొంతమంది గాయపడ్డారు. తాజాగా సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో యాజమాన్యంపైనే కేసు పెడతారనుకున్నారు. గానీ.. చివరికది అల్లు అర్జున్ గుమ్మం దాకా వస్తుందని ఎవరూ ఊహించలేకపోయారు. ఓ పక్క పుష్ప-2 సిన్మా రికార్డులు బ్రేక్ చేస్తున్న టైంలో.. ఇలాంటి బ్రేకింగ్ న్యూస్ వినాల్సి వస్తుందని అనుకోలేదెవరూ..! అందుకే దేశమంతా ఇప్పుడు అల్లు అర్జున్ అరెస్ట్ గురించే చర్చ.
ఇక చివరికి రిమాండ్‌కి నాంపల్లి కోర్టు ఆదేశించిన.. కాసేపటికే హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అరెస్టే ఓ సంచలనమైతే.. కోర్టుల్లోవాదోపవాదాలు, తీర్పులతో కొన్ని గంటలపాటు నరాలు తెగే ఉత్కంఠ. నాంపల్లి కోర్టు రెండు వారాల రిమాండ్ విధిస్తే, అల్లు అర్జున్‌ని జైలులో అడుగుపెట్టగానే మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది హైకోర్టు. అల్లు అర్జున్‌పై పెట్టిన సెక్షన్లు ఈ కేసుకు వర్తించవని అభిప్రాయపడ్డ హైకోర్టు.. 4వారాల మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. దీంతో అప్పటిదాకా టెన్షన్ పడ్డ ఫ్యామిలీ, ఫ్యాన్స్ ఊపిరి పీల్చుకున్నారు. చంచల్‌గూడ జైల్లోకి అడుగుపెట్టి.. కాసేపటికే తిరిగొచ్చేశారు పుష్పరాజ్.రిమాండ్ కాస్తా రిలీజ్‌గా మారటంతో పుష్పరాజ్ హ్యాపీ. కేసు టెన్షన్ లేకుండా కొన్ని వారాలపాటు సిన్మా సక్సెస్‌ని ఆయన ఎంజాయ్ చేయొచ్చు. అయితే ఈమధ్య టాలీవుడ్‌ని ఏవో ఒక కేసులు వెంటాడుతున్నాయి. లైంగిక వేధింపుల కేసులో ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ జైలుకెళ్లాల్సి వచ్చింది. బెయిల్‌పై బయటికొచ్చినా ఈ కేసు ఆయన కెరీర్‌కి మైనస్‌గా మారింది. ప్రముఖ హీరో నాగార్జున ఎన్-కన్వెన్షన్ కూల్చివేత టాలీవుడ్‌లో కలకలం రేపింది. ఆ తర్వాత తమపై అనుచిత వ్యాఖ్యలతో మంత్రి కొండా సురేఖపై న్యాయపోరాటానికి దిగింది నాగార్జున ఫ్యామిలీ. జర్నలిస్టులపై దాడికి పాల్పడ్డ మోహన్‌బాబుపై ఇప్పటికే హత్యాయత్నం కేసు నమోదైంది. ప్రస్తుతం ఆయన పరారీలో ఉన్నారు. తాజాగా అల్లు అర్జున్ ఎపిసోడ్ టాలీవుడ్‌నే కాదు మొత్తం సిన్మా ఇండస్ట్రీనే కుదిపేసింది..!

# బతుకమ్మను అవమానించారు..

మాట్లాడారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో ఎమ్మెల్సీ కవిత నేడు మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణ తల్లి చేతిలో బతుకమ్మ ఎందుకని కాంగ్రెస్ నేతలు ప్రశ్నిస్తున్నారని, అయితే ఇందిరాగాంధీ, సోనియా, రాహుల్ కూడా బతుకమ్మ ఎందుకు ఆడారని నిలదీశారు. బీఆర్ఎస్ హయాంలో బతుకమ్మను రాష్ట్ర పండుగగా గుర్తించామని చెప్పారు. జీవో కూడా విడుదల చేశామని గుర్తు చేశారు. తెలంగాణ తల్లి రూపాన్ని ఎలా మారుస్తారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. ఉద్యమంలో స్ఫూర్తి నింపిన రూపాన్ని విగ్రహంగా మలుచుకున్నామని చెప్పారు. తెలంగాణ తల్లిపై రేవంత్ రెడ్డి సర్కార్ గెజిట్ ఇవ్వడం దారుణమన్నారు. బ్రిటీష్ ప్రభుత్వం కూడా భరతమాత విగ్రహంపై గెజిట్ ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వారి విగ్రహాలు పెట్టుకున్నామని అన్నారు. జీవో ఇస్తేనే వారి విగ్రహాలు పెడతామా అని ప్రశ్నించారు. ప్రజలను అవమానించేలా తెలంగాణ తల్లి జీవో ఇచ్చారన్నారు. రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ ప్రయోజనాలే ముఖ్యమని, ప్రజలు కాదన్నారు. ఆ పార్టీది తెలంగాణ వాదం కాదని, కాంగ్రెస్ వాదమని విమర్శించారు. కాంగ్రెస్ వాళ్లకు ఓట్లు ఉన్నప్పుడే తెలంగాణ ప్రజలు గుర్తుకు వస్తారని ధ్వజమెత్తారు.ఎన్ని కేసులు పెట్టినా ఊరూరా తెలంగాణ తల్లిని నిలుపుకుంటామన్నారు. కేసులకు భయపడేది లేదని స్పష్టం చేశారు.

# అందరికీ సంక్షేమం...
# అదే స్వర్ణాంధ్ర విజన్ చంద్రబాబు

సూత్రంగా విజన్లో చేర్చామని చంద్రబాబు వివరించారు.

**ఏపీ దశ దిశను మార్చుతుంది...**

స్వర్ణాంధ్ర విజన్ 2047 రాష్ట్ర దశ దిశను మారుస్తుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ప్రజల తలరాతల్ని, భావితరాల భవిష్యత్తును మార్చే డాక్యుమెంట్ ఆవిష్కరణ సరికొత్త చరిత్రకు నాందిపలికారని అన్నారు. రాష్ట్రంలో విధ్వంసం నాడు ఊహించిన దానికంటే ఎక్కువ జరిగిందని నేడు పని చేస్తుంటే తెలుస్తోందని అన్నారు. పరిపాలన ప్రారంభించిన 6 నెలల్లోనే విజన్ డాక్యుమెంట్ రూపొందించి దేశానికి అంకితం చేశామంటే, అది ప్రజల పట్ల తమకున్న బాధ్యతకు నిదర్శనమని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు.
తెలుగుజాతి ప్రపంచంలోనే నెంబర్ 1గా, ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రగామిగా నిలవాలనే సంకల్పంతో ముందుకెళ్తున్నామన్నారు. నేడు 3 వేల డాలర్లకంటే తక్కువగా ఉన్న తలసరి ఆదాయం 2047 నాటికి 42 వేల డాలర్లకు పెరగాలన్నది లక్ష్యమని తెలిపారు. విజన్ డాక్యుమెంట్ కోసం 17 లక్షల మంది ప్రజలు తమ ఆలోచనలు పంచుకున్నారన్నారు. సంస్కరణలు ద్వారానే ప్రజల జీవితాల్లో మార్పులు తీసుకురాగలమని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. స్వచ్ఛాంధ్ర అంటే స్వచ్ఛమైన ఆలోచనలు ఉండాలంటూ స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ కార్యక్రమం స్టాల్స్ వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు ఛలోక్తులు విసిరారు. పరీక్షలకు ఎలా సిద్ధమవుతున్నారంటూ విద్యార్థులతో సీఎం ముచ్చటించారు. మహిళా రైతులతో ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ముఖాముఖి మాట్లాడారు. మహిళా ఆర్థికాభివృద్ధికి అందుతున్న తోడ్పాటుపై నేతలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆక్వా ఉత్పత్తుల రవాణాలో ఇబ్బందులు పరిష్కరించాలని ఆక్వా రైతులు కోరారు. మహిళా ఆర్థికాభివృద్ధికి ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటామని డ్వాక్రా మహిళ సుహాసిని అన్నారు. 2047 నాటికి ఏపీ దేశంలోనే అగ్రస్థానంలో నిలవాలని ఇంటర్మీడియట్ విద్యార్థిని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విజన్ స్వర్ధాంధ్ర 2047పై ప్రత్యేక వీడియో విడుదల చేశారు.

# పార్లమెంట్‌లో జమిలీ బిల్లు

ఖాయంగా కనిపిస్తోంది. కాగా ఈ పరిస్థితుల మధ్య అటు ఎన్డీఏ, ఇటు ఇండియా బ్లాక్.. మూడంచెల విప్‌ను జారీ చేశాయి. నేడు, రేపు ఈ విప్ అమలులో ఉంటుంది. ఈ రెండు రోజుల పాటు ప్రతి సభ్యుడూ తప్పనిసరిగా లోక్‌సభ, రాజ్యసభ సమావేశాలకు హాజరు కావాల్సి ఉంటుందని ఆదేశించాయి. రాజ్యాంగంపై చర్చ చేపట్టడమే దీనికి ప్రధాన కారణం. సభ ఆరంభమైన వెంటనే కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా రాజ్యాంగంపై చర్చను ఆరంభించే అవకాశం ఉంది. రేపు కూడా ఇది కొనసాగుతుంది. కేంద్ర మంత్రి జేపీ నడ్డా రాజ్యసభలో దీనిపై చర్చ మొదలు పెడతారు. ఉభయ సభల్లో ఏకకాలంలో చర్చ కొనసాగే అవకాశం ఉంది.

# చంద్రబాబుకు
# ఇదంతా అవసరమా అనిపిస్తుంది

అవ్వాలనో, బిజినెస్ మేన్ అవ్వాలనో, డాక్టర్ అవ్వాలనో రాసుకున్నప్పుడు చాలా హాస్యాస్పదంగా అనిపిస్తుంది... కానీ అది ఒక దిక్సూచి అని పేర్కొన్నారు. "చంద్రబాబు విజన్-2020 అన్నప్పుడు మాదాపూర్ లో మేం చూసింది రాళ్లు గుట్టలే. కానీ చంద్రబాబు సైబర్ సిటీని చూశారు. తాజ్ మహల్ నిర్మాణానికి రాళ్లెత్తిన కూలీలు గుర్తు లేకపోవచ్చు కానీ... ఆ నిర్మాణం గుర్తుండిపోతుంది. అలాంటిదే సైబర్ సిటీ కూడా. ఈ రోజున ఇన్ని లక్షల మందికి ఉపాధి కల్పిస్తోన్న సైబర్ సిటీకి రూపకర్త చంద్రబాబే. ఇవాళ విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరిస్తున్నప్పుడు మనసుకు చాలా తృప్తిగా అనిపించింది. కోట్ల మంది ప్రజలకు బలం ఇవ్వడానికి, ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి ఇది బాటలు పరుస్తుంది. వ్యక్తి వ్యవస్థను నిర్మిస్తే... ఆ తర్వాత వ్యవస్థ వ్యక్తులను తయారుచేస్తుంది. చంద్రబాబు సుదీర్ఘ అనుభవం, నాయకత్వ సామర్థ్యం అమోఘమైనవి. నిద్రాహారాలు లేకుండా ఆయన పడే తపన చూస్తుంటే... ఆయనకు ఇదంతా అవసరమా అని చాలామందికి అనిపిస్తుంటుంది. ఓవైపు నాలుగు దశాబ్దాల అనుభవం ఉన్న పార్టీని నడిపించాలి... పార్టీ వ్యక్తుల్లో ఆశలు ఉంటాయి... వాటిని పరిగణనలోకి తీసుకోవాలి... మరోవైపు తన కుటుంబాన్నే కాకుండా ఐదు కోట్ల మంది ప్రజలు తన కుటుంబంలా చూసుకోవాలి... వారి అవసరాలు తీర్చాలి... ఇంకో వైపు రాజకీయ ప్రత్యర్థులు చేసే దాడులు తట్టుకోవాలి... ఇవన్నీ ఎదుర్కొంటూ నిలబడడం చంద్రబాబు ప్రత్యేకత. ప్రధాని నరేంద్ర మోదీ వికసిత భారత్ గురించి ఆలోచిస్తుంటారు... దాన్లో విజన్-2047 కూడా ఓ అంతర్భాగం. ఒక వ్యక్తి కంటే కల... కోట్లాది మంది కలగంటే అది ఒక పరిపూర్ణ సంకల్పం... అదే మన స్వర్ణాంధ్ర విజన్-2047" అని పవన్ కల్యాణ్ వివరించారు.

# ప్రతిపక్షాల దుష్ప్రచారాన్ని
# ఎండగట్టాలి.. మంత్రి సీతక్క

ఉచిత బస్సు, పథకాలను అందిస్తున్నాట్లు మంత్రి తెలిపారు. నిర్మల్ జిల్లాలోని దిల్వాల్ పూర్ లో ఇత్తనాలు ఫ్యాక్టరీకి అనుమతులను గత బీఆర్ఎస్ ప్రభుత్వమే అనుమతి ఇచ్చిందని, కానీ ఇప్పుడు బీఆర్ఎస్ నాయకులు రైతులను రెచ్చగొట్టి ఉసిగొల్పుతున్నారన్నారు. ప్రభుత్వం అభివృద్ధి పనులను ముమ్మరం చేస్తుందని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు.
ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యేలు విఠల్ రెడ్డి, నారాయణరావు పటేల్, ట్రిబుల్ ఐటీ, బాసర ఆలయ అభివృద్ధి పరచాలని అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు.

# విమాన ప్రయాణికులకు
# గుడ్ న్యూస్..
## - ఇక ఆ ఇబ్బందులు ఉండవు..!




శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో జీఎంఆర్ గ్రూప్ కీలక ప్రకటన చేసింది. ఎయిర్‌పోర్టులో రెండో టెర్మినల్‌ను త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపింది. ఇది ప్రయాణికుల రద్దీని తగ్గించడంలో ఉపయోగపడనుంది. ప్రస్తుతం శంషాబాద్ ఎయిర్‌పోర్టు ప్రతి ఏడాదికి 3 కోట్ల మంది ప్రయాణికులకు సేవలు అందిస్తోంది. ఈ సంఖ్య 4.5 కోట్లకు చేరుకున్న తర్వాత కొత్త టెర్మినల్‌ను జీఎంఆర్ గ్రూప్ పూర్తిగా వినియోగంలోకి తీసుకురానుంది .ఇప్పటికే ఎఐతో పని చేసే ప్రెడిక్టివ్ ఆపరేషన్ సెంటర్‌ను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు శంషాబాద్‌లో ప్రారంభించారు. కొత్త టెక్నాలజీలను ఎయిర్‌పోర్టు పనితీరులో ప్రవేశపెట్టడం ద్వారా ప్రయాణికులకు మరింత మెరుగైన సేవాలు అందించోచ్చు అనే భావనలో జీఎంఆర్ గ్రూప్ ఉంది. డిజిటల్ ట్విన్ ప్లాట్‌ఫామ్ ద్వారా భద్రతా విధానాలను, సేవా సదుపాయాలను మరింత అప్‌డేట్ కానున్నాయి. ఇటీవలి కాలంలో విమానయాన రంగానికి సంబంధించి భద్రతా సమస్యలు ఎక్కువ అవుతున్న నేపథ్యంలో, శంషాబాద్ ఎయిర్‌పోర్టు ప్రత్యేక భద్రతా చర్యలను చేపట్టింది. సైబర్ భద్రతకు సంబంధించి కూడా పటిష్టమైన విధానాలు అమలు చేస్తున్నారు. 2010లో కేవలం 65 లక్షల ప్రయాణికులతో ప్రారంభమైన ఈ విమానాశ్రయం ప్రస్తుతం సంవత్సరానికి 3 కోట్ల మందికి సేవలందిస్తోంది. రోజువారీ విమాన సర్వీసులు 220 నుండి 550కు పెరిగాయి. ఇది భారతదేశ విమానయాన రంగంలో ఉన్న ప్రగతికి నిదర్శనంగా మారింది. వచ్చే 5 సంవత్సరాలలో దేశవ్యాప్తంగా 50 కొత్త విమానాశ్రయాలను నిర్మించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా పెట్టుకుంది. "హవాయి చెప్పల్ సే హవాయి సఫర్" అనే నినాదంతో భారతదేశంలో విమాన సేవలను విస్తరించేందుకు ఇప్పటికే కేంద్ర విమానయనా శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. శంషాబాద్ ఎయిర్‌పోర్టులో రెండో టెర్మినల్ ప్రారంభం, తెలంగాణను గ్లోబల్ ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ హబ్‌గా మారుస్తుందనే పలువురిలో అభిప్రాయం ఉంది.

మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
MANA VELUGU TELUGU DAILY
శనివారం 14 డిసెంబర్ 2024

## ముధోల్ ఎస్ఐ గా సంజీవ్ కుమార్



**ముధోల్ ( మనవెలుగు ) డిసెంబర్ 13 :**మండల కేంద్రమైన ముధోల్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా సంజీవ్ కుమార్ శుక్రవారం పదవి బాధ్యతలను చే పట్టారు. నిర్మల్ రూరల్ పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ గా విధులు నిర్వహించి బదిలీపై ముధోల్ పోలీస్ స్టేషన్ కి వచ్చా రు. బాధితులు చేపట్టిన ఎస్ఐ ముధోల్ సిఐ గుమ్మడి మల్లేష్ కు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగు చ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## పోలింగ్ కేంద్రాలపై రాజకీయ నాయకులతో సమావేశం



**ముధోల్ ( మన వెలుగు ) డిసెంబర్ 13 :**స్థానిక సంస్థల ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాలు, వార్డ్ వివరాలను వివిధ రాజకీయ పార్టీల నాయకులతో ప్రత్యేక సమావేశం ఎంపీడీవో శివకుమార్ నిర్వహించారు. శుక్రవారం మండల కేంద్రమైన ముధోల్ లోని మండల పరిషత్తు కార్యాలయంలో 19 గ్రామ పంచాయతీల వార్డుల పోలింగ్ బూత్ జాబితాను పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అన్ని రాజకీయ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. 19 గ్రామ పంచాయతీలలో మొత్తం 166 వార్డులు ఉన్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా వార్డులలో ఓటర్ జాబితా వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ నాజీముద్దీన్, రాజకీయ పార్టీల నాయకులు కోరి పోతన్న, రావుల శ్రీనివాస్, అజీజ్, కిషన్, కాసరం శ్రీకాంత్, బాలు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ప్రిన్సిపల్ కు సన్మానం



**ముధోల్ ( మన వెలుగు ) డిసెంబర్ 13 :**మండల కేంద్రమైన ముధోల్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బదిలీపై వెళ్తున్న ప్రిన్సిపల్ కైసర్ పాషా- అధ్యాపకులు ఆయేషా అర్షియా- నాన్ టీచింగ్ స్టాఫ్ దామోదర్, లింగయ్య, నర్మదాబాయిలకు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిర్మల్ జిల్లా డిఐఈఓ పరశురాం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సునీల్ కుమార్, జిల్లా జూనియర్ లెక్చరర్ సంఘం అధ్యక్షులు వినోద్ కుమార్, అధ్యాపకులు గంగాధర్, నారాయణ, శ్రీనివాస్, ప్రశాంత్, రెహమాన్, శంషుద్దీన్, గణేష్, సురేష్, పద్మ, స్వరూపా, తదితరులు పాల్గొన్నారు.

## నిమిషం ఆలస్యమైనా అనుమతి లేదు

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ ప్రతినిధి ( మన వెలుగు ) డిసెంబర్ 13 :**ఈనెల 15 ,16 న నిర్వహించే గ్రూప్- 2 పరీక్షలకు నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రాల్లోకి లోనికి అనుమతి లేదు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఓ ప్రకటనలో తెలిపారు డిసెంబర్ 15న ఉదయం 10 గంటలకు నుంచి మధ్యాహ్నం 12: 30 వరకు మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 : 30 వరకు పరీక్షలు జరుగుతుందని తెలిపారు, పరీక్షా కేంద్రలకు గంట ముందుగానే చేరుకోవాలని, పబ్లిక్ సర్వీస్ కమిషన్ సూచనలను అభ్యర్థులను ప్రకటించడం తెలిపారు,

### డైట్ చార్జీల పెంపు ప్రారంభం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలి



**నిర్మల్ ప్రతినిధి ( మన వెలుగు డిసెంబర్ 13 :**డిసెంబర్ 14న నిర్మల్ జిల్లాలో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్స్, మోడల్ స్కూల్, ఆశ్రమ పాఠశాలలు, కేజీబీవీలో 40 శాతం డైట్ చార్జీల కార్యక్ర మాన్ని నిర్మల్ లో ఘనంగా నిర్వహించాలని సిఎస్ ఆదేశించారు డైట్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్ర మానికి పిల్లల తల్లిదండ్రులకు ఆహ్వానించాలని అన్నారు ఉదయం 11 నుంచే మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ కార్యక్రమం జరగాలని అధికారులకు సూచించారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వే పకడ్బందీగా చేపట్టాలి

### - ముధోల్ తహసీల్దార్ శ్రీకాంత్




**ముధోల్ ( మన వెలుగు ) డిసెంబర్ 13 :**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియలో దరఖాస్తుదారుల వివరాలను పొరపాట్లు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని ఎంపీడీఓ శివకు మార్-తహసీల్దార్ శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం ముధోల్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులకు ఇందిరమ్మ ఇండ్ల సర్వేపై సూచనలు అందజేశారు. ఎంపిడిఓ శివకుమార్ మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమంలో ఇండ్లు లేవని దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులకు సంబంధించి పూర్తి సర్వే నిర్వహించి, వివరాలను యాప్ లో పొరపాట్లు లేకుండా నమోదు చేయాలన్నారు. ప్రతి 500 ఇండ్లకు ఒక సర్వేయర్ ను కేటాయించడం జరుగు తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో కలిసి సర్వే పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# గత పాలకులు బాసర ట్రిపుల్ ఐటి ని భ్రష్టు పట్టించారు

### - ట్రిపుల్ ఐటి పై దృష్టి సారించండి

### -మంత్రి సీతక్క కు సూచించిన ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్



**ముధోల్ ( మన వెలుగు ) డిసెంబర్ 13 :**గత పది సంవత్సరాల కాలంలో గత పాలకులు, బాసర ట్రిబుల్ ఐటీ ని భ్రష్టు పట్టించారని, ఇకనైనా ట్రిబుల్ ఐటీ పై దృష్టి సారించాలని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి సీతక్కకు సూచించారు. శుక్రవారం మంత్రి సీతక్క ట్రిబుల్ ఐటీ లో అధికారులతో సమీక్షించిన సందర్భంగా మాట్లాడారు. అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి మూలంగానే ట్రిబుల్ ఐటీ ఏర్పాటయిందని ఆయన సేవలను ఇక్కడి ప్రాంతవాసులు ఎన్నటికీ మర్చిపోరన్నారు. ఏడు కోట్ల రూపాయలతో నాలుగు సంవత్సరాల క్రితం సోలార్ ప్లాంట్ ఏర్పాటు అయితే, ఇప్పటికీ ప్రారంభించకపోవడం శోచనీయమన్నారు. పాలన విభాగంలో కిందిస్థాయి అధికారులతో పనులు చేయించడం సరికాదన్నారు. ట్రిబుల్ ఐటీ అభివృద్ధికి 50 కోట్ల రూపాయల నిధులు ఇవ్వాలని కోరారు. విద్యా ర్థులకు మినీ స్టేడియం ఏర్పాటు చేయాల్సిందిగా సూచించారు. ట్రిబుల్ ఐటీకి తాను స్వయంగా పలుమా ర్లు వచ్చి పరిశీలించాలని , వాష్ రూమ్ లతో పాటు పలు సౌకర్యాలు లేవన్నారు.

**ట్రిబుల్ ఐటి అవకతవకలపై విచారణ జరిపించండి...**

గత పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో బాసర ట్రిబుల్ ఐటీ లో అవకతవకలు జరిగాయని వాటిపై విచారణ జరిపించాలని విద్యార్థులు మంత్రి సీతక్కకు తెలియజేశారు. విచారణ జరిపి అక్రమాలకు పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ట్రిబుల్ ఐటీ భ్రష్టు పట్టడానికి కారణం అప్పటి పాలకులేనన్నారు. 9000 మంది విద్యార్థులు ఉన్నారని సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. రీడింగ్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు. రిజిస్ట్రార్,అసి స్టెంట్ రిజిస్ట్రార్ పోస్టులతో పాటు ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలన్నారు. అయితే ఈ సమావేశం లో విద్యార్థులు గత పాలకులు అని మాటిమాటికి అనడం మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి అక్కడే ఉండడం కొస మెరుపు

**సమస్యలను పరిష్కరిస్తా**

ట్రిబుల్ ఐటీ లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తామని జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క అన్నారు. ట్రిబుల్ ఐటీని సందర్శించి అధికారులతో సమీక్ష నిర్వహించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ సూచనల ను పరిగణలోకి తీసుకొని విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు వెల్లడించారు. విద్యార్థులు లక్ష్య సాధన తో చదివి ఉన్నత స్థాయిలో స్థిరపడాలన్నారు. సమావేశంలో కలెక్టర్ తో పాటు ట్రిబుల్ ఐటీ అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సమావేశం



**ముధోల్ ( మన వెలుగు ) డిసెంబర్ 13 :**బాసర మండల కేంద్రంలో ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా మన తెలంగాణ రాష్ట్ర మంత్రి పంచాయతీరాజ్ శాఖ మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క మరియు టీపీసీసీ జనరల్ సెక్రెటరీ సత్తు మల్లేష్ , ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎంఎల్ సి దండే విఠల్ గారు,ఆదిలాబాద్ జిల్లా పార్లమెంట్ ఇంచార్జి అత్రం సుగుణ ,నిర్మల్ డిసిసి అధ్యక్షులు శ్రీ హరి రావు హాజరయ్యారు. గౌరవ మంత్రి సీతక్క గారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలోపే సుమారు 21 వేల కోట్లను రైతుల యొక్క రుణమాఫీకి కేటాయించమని అన్నారు. బాసర దేవాలయం అభివృద్ధి కొరకు నిధులు తప్పకుండా కేటాయిస్తాం మరియు ముధోల్ నియోజకవర్గ అభివృద్ధి కూడా నిధులు కేటాయిస్తామని అన్నారు. బిజెపి ప్రభుత్వం 11 సంవత్సరాలుగా అధికారంలో ఉండి తెలంగాణకు ఎటువంటి నిధుల విషయంలో చాలా అన్యాయం చేస్తుందని. ఇక్కడ ఆదిలాబాద్ జిల్లాలో నలుగురు ఎమ్మెల్యేలు ఒక ఎంపీ ఉండి కూడా కనీసం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు ఇంకొక నవోదయ పాఠశాల ను మంజూరు చేయించలేరు అని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ,జన్ధన్ ఖాతాలు తీస్తే ప్రతి ఒక్కరి అకౌంట్లో 14 లక్షలు వేస్తా అని ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా వేసింది లేదు అన్నారు. ప్రజలు ఆ డబ్బుల కోసం ఎదురుచూస్తున్నారు అని అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం 200 యూనిట్ల ఉచిత కరెంటును మరియు మహిళలకు ఫ్రీ బస్సు పథకమును,సిలిండర్ యొక్క సబ్సిడీ 500 రూపాయలు అందిస్తుంది అని అన్నారు. రైతులెవరు కూడా నిరాశ పడొద్దు తొందర్లోనే రుణమాఫీని అందని రైతులకు కూడా రుణమాఫీ అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు జీ విఠల్ రెడ్డి మరియు మాజీ శాసనసభ్యులు బోస్లే నారాయణరావు పటిల్ బైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ డైరెక్టర్లు, పీఏసిఎస్ అధ్యక్షులు మరియు డైరెక్టర్లు, జిల్లా సహకార బ్యాంకు డైరెక్టర్ లు, మాజీ ఎంపీపీలు మాజీ జెడ్పిటిసిలు మాజీ సర్పంచులు,ముధోల్ నియోజక వర్గ కాంగ్రెస్ ముఖ్య నాయకులు మరియు పదాధికారులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# 4వ బ్యాచ్ సంఘమిత్ర, సైబరాబాద్ సంయుక్త ప్రారంభం



**శేర్లింగంపల్లి (మన వెలుగు) డిసెంబర్ 13 :**సైబరాబాద్ పోలీసులు ఎస్ సి ఎస్ సి సంయుక్తంగా మార్గదర్శక్ 14వ బ్యాచ్ సంఘమిత్ర 4వ బ్యాచ్ కార్యక్రమాలను ప్రారంభించారు. టి సిఎస్ , ఇన్ఫోసిస్ , వెల్స్ ఫార్గో , బేరకాడియా ,హెచ్ఎస్బీసీ , ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ ఇతరులతో సహా 16 ప్రముఖ సంస్థలకు ప్రాతినిధ్యం వహిస్తున్న మొత్తం 47 మంది మార్గదర్శకులు క్షేత్ర సందర్శనలతో కూడిన ఆరు వారాల శిక్షణా కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. అదనంగా, సంఘమిత్ర చొరవ కింద సైబరాబాద్‌లోని గేటెడ్ కమ్యూనిటీల నుండి 36 మంది ప్రతినిధులు ధృవీకరించబడ్డారు. మార్గదర్శక్ ప్రోగ్రామ్ వాలంటీర్లను సానుభూతితో కూడిన మద్దతును అందించడం ద్వారా పోలీసు, కుటుంబ సలహా కేంద్రాలు, షెల్టర్ హోమ్‌లు చట్టపరమైన లేదా వైద్య సహాయం వంటి తగిన ఏజెన్సీలతో కనెక్షన్‌లను అందించడం ద్వారా మొదటి ప్రతిస్పందనదారులుగా వ్యవహరించడానికి సన్నద్ధం చేస్తుంది. అదేవిధంగా, సంఘమిత్రలు పెంపొందించే కమ్యూనిటీ వాతావరణాన్ని సృష్టించడానికి మరియు నివాసితులకు భావోద్వేగ మద్దతును అందించడానికి శిక్షణ పొందుతారు. డి జోయెల్ డేవిస్, జెట్ . కమీషనర్ ఆఫ్ పోలీస్, ట్రాఫిక్, సైబరాబాద్, వాలంటీర్ల ప్రయత్నాలను ప్రశంసించారు మీరు సమాజానికి జ్యోతులు. ఉద్యోగులు సంఘాలకు సహాయక వ్యవస్థగా మీ పాత్ర మన సమాజాన్ని బలోపేతం చేస్తుంది. రమేష్ కాజా,సెక్రటరీ జనరల్ ,ఎస్ సి ఎస్ సి పౌరుల ప్రమేయం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు: ఈ కార్యక్రమం వ్యక్తులు సమాజానికి తిరిగి ఇవ్వడానికి అందరికీ సురక్షితమైన వాతావరణాన్ని పెంపొందించడానికి ఒక అర్ధవంతమైన వేదికను అందిస్తుంది. సృజన కర్ణం,డీసీపీ , ఉమెన్ %డ% చైల్డ్ సేఫ్టీ వింగ్ (డబ్ల్యూ %డ% సి డబ్ల్యూ ఎస్ ),సైబరాబాద్ వాలంటీర్లను అప్రమత్తంగా క్రియాశీలకంగా ఉండాలని కోరారు, అసాధారణ పరిస్థితుల పట్ల అప్రమత్తంగా ఉండండి, వాటిని సున్నితత్వంతో నిర్వహించండి బాధితులను సమర్ధవంతంగా ఆదుకోవడానికి సరైన తీర్పును వర్తింపజేయండి. మమతా మాదిరెడ్డి, జైటి .సెక్రటరీ, ఎస్ సి ఎస్ సి ఉమెన్స్ ఫోరమ్, మార్గదర్శకులు సంఘమిత్రలచే 700 కంటే ఎక్కువ జోక్యాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి,అనేక మంది జీవితాలపై సానుకూల ప్రభావం చూపాయి. సంఘమిత్ర ప్రోగ్రాం లీడ్ విష్ణుప్రియ సక్సేన,ఈ కార్యక్రమాలు పౌరులకు పోలీసులకు మధ్య కీలకమైన వారధిగా పనిచేస్తాయి, విశ్వాసం సహకారాన్ని పెంపొందించాయి. శాస్త్రవేత్తలు, పైలట్లు, ప్రొఫెసర్లు, ఉపాధ్యాయులు గృహిణులతో సహా వాలంటీర్లతో పాటు ప్రెస్టీజ్ హై ఫీల్డ్స్, బీహెచ్ఈఎల్ పిబిఈఎల్ ఇతరులు వంటి వివిధ గేటెడ్ కమ్యూనిటీల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. లాంచ్ ఈవెంట్‌కు జెటి సహ ప్రముఖులు హాజరయ్యారు. సీపీ , ట్రాఫిక్,డి జోయెల్ డేవిస్, ఐపీస్ , రమేష్ కాజా,సెక్రటరీ జనరల్,ఎస్ సి ఎస్ సి మమత మాదిరెడ్డి, జెట్ . సెక్రటరీ, ఎస్ సి ఎస్ సి ఉమెన్స్ ఫోరమ్,సృజన కర్ణం,డీసీపీ ,డబ్ల్యూ డబ్ల్యూ %డ% సిఎస్ డబ్ల్యూ , సైబరాబాద్ పోలీస్, ప్రోగ్రామ్ లీడ్ విష్ణుప్రియ సక్సేనా, సోనియా సహగల్, హర్షా అగర్వాల్ మాలతి వంటి ఇతర ప్రముఖ సహకారులు.

# నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే




**శేర్లింగంపల్లి (మన వెలుగు) డిసెంబర్ 13 :**కొండాపూర్ డివిజన్ పరిధిలోని మాదాపూర్ ప్రాంతంలో గల విట్టల్ రావు నగర్ లో కాలనీలో 34 లక్షలు అంచనా వ్యయంతోనూ, కావూరి హిల్స్ కాలనీలో 34 లక్షలు అంచనా వ్యయంతోనూ నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు పిఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరేకపూడి గాందీ కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్, స్థానిక నాయకులతో కలసి శంకుస్థాపన కార్యక్రమం చేయుట జరిగింది. ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ హమీద్ పటేల్ తో బాటుగా కార్పొరేటర్లు వి.గంగాధర్ రెడ్డి , రాగం నాగేందర్ యాదవ్, సీనియర్ నాయకులు గడ్డం తిరుపతి రెడ్డి, షేక్ చాంద్ పాషా, నీరుడి గణేష్ ముదిరాజ్, మల్లెల రాజు యాదవ్, కుమ్మరి సిల్వర్ శ్రీనివాస్, సాయి యాదవ్, మొహ్మద్ అబ్దుల్ వసీం, హరి, సురేందర్ రెడ్డి, మాధవ్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ 2 పరీక్షకు పటిష్టమైన బందోబస్తు

**పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ (సెక్షన్ 144 ) అమలు**

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**




**జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) డిసెంబర్ 13 :**రెండు రోజులు పాటు జరిగే గ్రూప్-2 రాత పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు శాఖ అన్ని రకాల పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పి తెలిపారు. జిల్లాలో గ్రూప్-2 పరీక్షకు 10907 మంది అభ్యర్థులు హాజరవుతున్నారని, ఇందుకు జిల్లా పరిదిలో 35, పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జగిత్యాల టౌన్ మరియు రూరల్ పోలీస్ స్టేషన్ల పరిధిలో (23 ) , కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో (07), మల్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో (02 ),కొడిమ్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో (జేఎన్టీ యూ) (03 ) ఈ పరీక్షా కేంద్రాల వద్ద 163 బి.ఎన్.యస్.యస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని తెలిపారు.పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్, మరియు చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు, మూసి వేయాలని, మరియు పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దు అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు మొత్తం 200 మంది పోలీస్ అధికారులతో భద్రత ఏర్పాట్లు చేయడం జరిగింది. అందులో (09) సి.ఐ స్థాయి అదికారులు, (21) మంది ఎస్.ఐ స్థాయి అధికారులు, (170 ) మంది ఏఎస్ఐ/హెచ్‌సి/పిసి/ హోం గార్డ్ అధికారులు ఇట్టి బందోబస్త్ లో పాల్గొంటారని ఎస్పీ తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్ నందు పొందుపరిచిన విధంగా సమయానికి చేరుకోవాలని అన్నారు. అభ్యర్థులు తమవెంట పరీక్షా హాల్ లోకి సెల్ ఫోన్లు, ట్యాబ్, పెన్ డ్రైవ్, బ్లూటూత్, ఎలక్ట్రానిక్ వాచ్, కాలిక్యులేటర్లు, వాలెట్లు,వంటివి తీసుకువెళ్లడానికి అనుమతి ఉండదని చెప్పారు. పరీక్ష కేంద్రంలోకి వెళ్లేముందే ప్రధాన గేట్ వద్ద తనిఖీలు నిర్వహించే పోలీసు వారికి సహకరించగలరని పేర్కొన్నారు.

# సిరియా: ఇక్కడ నీళ్లు బంగారం కంటే ఎక్కువ..



తుర్కియే, సిరియా, వైమానిక దాడులు, నీటి సరఫరా, విద్యుత్ సరఫరా, ముడి చమురు, సహజవాయువు, ఎర్డోవాన్ తుర్కియే వైమానిక దాడులతో ఈశాన్య సిరియాలో పది లక్షల మందికి విద్యుత్, తాగునీటి సరఫరా ఆగిపోయింది. ఇది అంతర్జాతీయ చట్టాల ఉల్లంఘనే అని నిపుణులు చెబుతున్నారు.కుర్దిష్ అటానమస్ అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ నార్త్ అండ్ ఈస్ట్ సిరియా (ఏఏఎన్ఈఎస్) అధీనంలో 2019 అక్టోబర్ నుంచి 2024 జనవరి వరకు ఉన్న ముడి చమురు క్షేత్రాలు, సహజవాయు కేంద్రాలు, విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలపై తుర్కియే వందకు పైగా దాడులు జరిపినట్లు తేలింది.వాతావరణ మార్పుల వల్ల ఈ ప్రాంతంలో నాలుగేళ్ల నుంచి తీవ్ర కరవు పరిస్థితులు ఏర్పడ్డాయి. దీనికి తోడు ఏడాది నుంచి కొనసాగుతున్న అంతర్యుద్ధంతో పరిస్థితులు క్షీణించాయి. తాజా దాడుల వల్ల మానవతా సంక్షోభం మరింత ముదిరింది.ఇక్కడ ఇప్పటికే తాగునీటి కొరత ఉంది. అయితే విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల మీద గత ఏడాది అక్టోబర్‌లో జరిగిన దాడుల వల్ల అలౌక్‌లోని ప్రధాన తాగునీటి సరఫరా కేంద్రానికి విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ఈ మంచినీటి కేంద్రం మూతపడింది. బీబీసీ ఈ ప్రాంతాన్ని రెండు సార్లు సందర్శించినప్పుడు అక్కడి ప్రజల తాగునీటి ఇబ్బందులను గుర్తించింది.తాను టెర్రరిస్టు గ్రూపుగా గుర్తించిన కుర్దిష్ వేర్పాటు వాద గ్రూపుల ఆదాయ మార్గాలు, సామర్థ్యాలను లక్ష్యంగా చేసుకున్నట్టు తుర్కియే చెబుతోంది.ఈ ప్రాంతంలో కరవు ఉందని అందరికీ తెలుసు. దీనికితోడు తాగునీటి నిర్వహణ సరిగ్గా లేకపోవడం, మౌలిక వసతుల కల్పనలో నిర్లక్ష్యం పరిస్థితులను మరింత దిగజార్చాయి.“తుర్కియే తమ ప్రజల ఉనికిని తుడిచిపెట్టే ప్రయత్నం చేస్తోందని” ఏఏఎన్ఈఎస్ గతంలో ఆరోపించింది.తుర్కియే, సిరియా, వైమానిక దాడులు, నీటి సరఫరా, విద్యుత్ సరఫరా, ముడి చమురు, సహజవాయువు, ఎర్డోవాన్‌ఫొటో క్యాప్షన్,హస్సకేహ్‌లో ప్రజలకు సరిపడా నీరు అందడం లేదు.హస్సకేహ్ ప్రావిన్స్‌లో పది లక్షల మందికి పైగా ప్రజలు ఉన్నారు. వీరికి కావాల్సిన తాగునీరు అలౌక్ నుంచి వచ్చేది. కానీ ఇప్పుడు వీరంతా 12 కిలోమీటర్ల దూరం నుంచి అప్పుడప్పుడు వస్తున్న నీటి మీద ఆధారపడుతున్నారు.ప్రతి రోజూ వందల సంఖ్యలో ట్యాంకులు ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. ఈ నీటిని కూడా ముందుగా స్కూళ్లు, అనాథ ఆశ్రమాలు, ఆసుపత్రులు, అత్యవసరంగా నీరు అవసరమైన వారికే అందిస్తున్నారు. కానీ, ఈ నీరు అందరికీ సరిపోవడం లేదు.హస్సకేహ్ నగరంలో ప్రజలు నీటి ట్యాంకర్ల కోసం వేచి చూస్తూ, అవి రాగానే కొంచెం నీళ్లివ్వండని డ్రైవర్లను బతిమలాడటాన్ని బీబీసీ బృందం చూసింది. “ఇక్కడ నీళు బంగారం కంటే విలువైనవి.తుర్కియే, సిరియా, వైమానిక దాడులు, నీటి సరఫరా, విద్యుత్ సరఫరా, ముడి చమురు, సహజవాయువు, ఎర్డోవాన్

నీటి కోసం తాము యుద్ధం చేస్తున్నామని కొందరు స్థానికులు చెప్పారు. “మీరు (ట్యాంకర్ డ్రైవర్లు) నీళ్లు ఇవ్వకపోతే, మీ వాహనాల టైర్లను పంక్చర్ చేస్తాను” అని ఒక మహిళ వారిని బెదిరించారు.“మీకొక నిజం చెప్పనివ్వండి, ఈశాన్య సిరియా తీవ్రమైన మానవీయ సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది” అని హస్సకేహ్ వాటర్ బోర్డు కో ఆర్డినేటర్ యహ్యా అహ్మద్ చెప్పారు.

ఈ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు, సిరియాలో కొనసాగుతున్న అంతర్యుద్ధంతోనే కాకుండా, తుర్కియే, కుర్దిష్ నాయకత్వంలోని దళాల మధ్య పోరులోనూ నలిగిపోతున్నారు. అమెరికా మద్దతున్న సంకీర్ణంతో కలిసి 2018లో ఏర్పడిన ఏఏఎన్ఈఎస్ ఈ ప్రాంతం నుంచి ఇస్లామిక్ స్టేట్‌ను తరిమివేసింది. ఇస్లామిక్ స్టేట్ మళ్లీ పుంజుకోకుండా సంకీర్ణ దళాలు ఇప్పటికీ ఈ ప్రాంతంలోనే మకాం వేసి ఉన్నాయి.ఏఏఎన్ఈఎస్‌ను ప్రపంచ దేశాలు గుర్తించలేదని, అది తమ సరిహద్దుల్లో ఏర్పడిన “ఉగ్రవాద రాజ్యం అని” అని తుర్కియే అధ్యక్షుడు రెచెప్ తయిప్ ఎర్డొవాన్ అన్నారు.

తుర్కియేలో కుర్దుల స్వయం ప్రతిపత్తి కోసం దశాబ్దాలుగా పోరాడుతున్న కుర్దిస్తాన్ వర్కర్స్ పార్టీకి అనుబంధంగా ఏర్పడిన ఏఏఎన్ఈఎస్ ఒక మిలిషియా గ్రూపు అని తుర్కియే ప్రభుత్వం భావిస్తోంది. కుర్దిస్తాన్ వర్కర్స్ పార్టీని తుర్కియేతోపాటు యూరోపియన్ యూనియన్, అమెరికా, బ్రిటన్ టెర్రరిస్ట్ సంస్థగా ప్రకటించాయి.2023 అక్టోబర్ నుంచి 2024 జనవరి మధ్య ఏఏఎన్ఈఎస్ ఆధీనంలో ఉన్న మూడు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా కేంద్రాలు పని చెయ్యడం లేదు. అమౌదా, క్వామిషిలి, దార్బాసియాతో పాటు ఈ ప్రాంతానికి కీలకమైన స్వాదియేహ్‌లోని విద్యుత్ ఉత్పత్తి కేంద్రం కూడా పని చేయడం ఆగిపోయింది.

జనవరి, 2024లో దాడులకు ముందు తర్వాత ఈ ప్రాంతంలో రాత్రి పూట లైట్లు ఉన్నప్పుడు లేనప్పుడు తీసిన శాటిలైట్ చిత్రాల ద్వారా ఇక్కడ విద్యుత్ సరఫరా ఆగిపోయిందని తేలింది. “జనవరి 18న ఈ ప్రాంతంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిందని చెప్పేందుకు ఆధారాలు ఉన్నాయి”అని శాటిలైట్ చిత్రాలను విశ్లేషించిన నాసా శాస్త్రవేత్త రంజయ్ శ్రేష్ఠ చెప్పారు.ఈశాన్య సిరియాలో కరవు తర్వాత అంతర్యుద్ధం వల్ల పది లక్షల మందికి పైగా ప్రజలకు తాగునీటి సౌకర్యం దూరమైంది.మధ్యలో ఉన్న గీతను అటు ఇటు జరపడం ద్వారా రాత్రివేళల్లో విద్యుత్ సరఫరా అంతరాయాన్ని చూపే శాటిలైట్ చిత్రాలను ఈ కింద చూడవచ్చుస్వాదియేహ్, అముడా, ఖమిష్లిలో తుర్కియే దళాలు దాడులు చేసినట్లు ఐక్యరాజ్య సమితి తెలిపింది. దర్బసియెహ్ మీద జరిగిన దాడుల వెనుక తుర్కియే ఉందని మానవ హక్కుల సంస్థలు చెబుతున్నాయి.తాము కుర్దిస్తాన్ వర్కర్స్ పార్టీ, ది పీపుల్స్ ప్రొటెక్షన్ యూనిట్(వైపీజీ), కుర్దిష్ డెమొక్రటిక్ యూనియన్ (పీవైడీ) పార్టీని లక్ష్యంగా చేసుకున్నామని తుర్కియే చెబుతోంది.అమెరికా మద్దతున్న సిరియన్ డెమొక్రటిక్ ఫోర్సెస్‌లో వైపీజీ అతి పెద్ద మిలీషియా, దీంతో పాటు పీవైడీకి చెందిన మిలటరీ విభాగం కూడా. ఏఏఎన్ఈఎస్‌లో వైపీజీ ముఖ్యమైన పార్టీ.“పౌరులు లేదా పౌరులకు సంబంధించిన మౌలిక వసతుల్ని ఎన్నడూ లక్ష్యంగా చేసుకోలేదు” అని తుర్కియే ప్రభుత్వం బీబీసీతో చెప్పింది.“ఇరాన్, సిరియాల్లో కుర్తిస్తాన్ వర్కర్స్ పార్టీ, వైపీజీకి చెందిన మౌలిక వసతులు, భారీ భవనాలు, ఇంధన ఉత్పత్తి కేంద్రాలు మా సైన్యం, భద్రత బలగాలు, నిఘా వర్గాలకు అత్యున్నత లక్ష్యాలు” అని తుర్కియే విదేశాంగమంత్రి హకన్ ఫిదాన్ 2023 అక్టోబర్‌లో చెప్పారు.‘వర్జిన్ కాదు, అందగత్తె, వయసు 12 ఏళ్లు’- ఇస్లామిక్ స్టేట్ యాజిదీ అమ్మాయిలను అమ్మకానికి పెట్టిందిలా..ుర్కియే, సిరియా, వైమానిక దాడులు, నీటి సరఫరా, విద్యుత్ సరఫరా, ముడి చమురు, సహజవాయువు, ఎర్డోవాన్‌ఫొటో క్యాప్షన్,మౌలిక వసతుల విధ్వంసం జరిగినట్లు చూపిస్తున్న ఏరియల్ గ్రాఫిక్ చిత్రం“యుద్ధ నేరాలుగా పరిగణించాలి”ఈ అంతర్యుద్ధం పరిణామాలకు వాతావరణ మార్పుల ప్రభావం కూడా తోడైంది.2020 నుంచి ఈశాన్య సిరియా, ఇరాక్‌లోని కొన్ని ప్రాంతాల్లో తీవ్రమైన, అసాధారణమైన కరవు వ్యవసాయ రంగాన్ని బాగా దెబ్బ తీసింది.

టైగ్రిస్- యూఫ్రటిస్ నదీ పరివాహక ప్రాంతంలో గత 70 ఏళ్లలో ఉష్ణోగ్రతలు 2 సెల్సియస్ డిగ్రీ పెరిగాయని యూరోపియన్ క్లైమేట్ డేటా వెల్లడించింది.ఖాబౌర్ నది నుంచి గతంలో హస్సాకేహ్ నగరానికి నీటి సరఫరా జరిగేది. అయితే ఈ నదిలో నీటి పరిమాణం క్రమేపీ తగ్గిపోవడంతో ప్రజలు అలౌక్ వాటర్ స్టేషన్ వైపు మళ్లాల్సి వచ్చింది.తుర్కియే 2019లో రస్ అల్ ఏయిన్ ప్రాంతం మీద పట్టు సాధించింది. అలౌక్ ఈ ప్రాంతంలోనే ఉంది. దేశాన్ని టెర్రరిస్ట్ దాడుల నుంచి కాపాడేందుకు తాము “రక్షిత ప్రాంతాన్ని ఏర్పాటు చేయాలనుకుంటున్నట్లు” తుర్కియే చెబుతోంది.ఇది జరిగిన రెండేళ్ల తర్వాత అలౌక్ నుంచి ఈశాన్య సిరియాకు జరిగే నీటి సరఫరాలో తరచూ అంతరాయం ఏర్పడుతోందని ఐక్యరాజ్య సమితి అభ్యంతరాలు లేవనెత్తింది. దాదాపు 19 సార్లు నీటి సరఫరాను అడ్డుకున్నట్లు తెలిపింది.విద్యుత్ సరఫరా మౌలిక వసతుల మీద 2023 అక్టోబర్‌లో జరిగిన దాడులు, పౌరులకు తాగునీరు అందకుండా అడ్డుకోవడం వంటి వాటిని యుద్ధ నేరాలుగా పరిగణించాలని 2024 ఫిబ్రవరిలో స్వతంత్ర ఐక్యరాజ్యసమితి కమిషన్ ప్రచురించిన నివేదిక తెలిపింది. తుర్కియే, సిరియా, వైమానిక దాడులు, నీటి సరఫరా, విద్యుత్ సరఫరా, ముడి చమురు, సహజవాయువు, ఎర్డోవాన్‌బీబీసీ తాను కనుగొన్న అంశాల గురించి అంతర్జాతీయ న్యాయవాదుల వద్ద ప్రస్తావించింది.“ఇంధన వసతుల మీద తుర్కియే దాడుల వల్ల పౌరుల మీద దారుణమైన ప్రభావం పడింది. ఇది అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించడమే” అని ఆరిఫ్ అబ్రహాం చెప్పారు. ఆయన డౌటీ స్ట్రీట్ చాంబర్స్‌లో న్యాయవాదిగా పని చేస్తున్నారు.“అంతర్జాతీయ చట్టాల ఉల్లంఘన సంకేతాలు చాలా బలంగా ఉన్నాయి. వాటిపై న్యాయ నిపుణులతో దర్యాప్తు చెయ్యాలి” అని యూరోపియన్ సెంటర్ ఫర్ కాన్‌స్టిట్యూషనల్ అండ్ హ్యూమన్ రైట్స్‌లో ఇంటర్నేషనల్ క్రిమినల్ లాయర్ పాట్రిక్ క్రోకర్ చెప్పారు.తాము.

## గడువులోగా సర్వేను పూర్తి చెయ్యాలి

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ ప్రతినిధి ( మన వెలుగు ) డిసెంబర్ 13 :**నిర్మల్ జిల్లాలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం1,92,233 ఇండ్లకు దరఖాస్తు వచ్చాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రకటనలో తెలిపారు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం 500 దరఖాస్తులకు ఒక సర్వేయర్ ను నియమించి రాబోయే 20 రోజుల్లో పూర్తిస్థాయిలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే పూర్తి చేయాలని అభిలాష అభినవ్ సంబంధిత అధికారులను ఆదేశించారు

## మంత్రి సీతక్కకు జర్నలిస్టులు వినతి



**ముధోల్ ( మన వెలుగు ) డిసెంబర్ 13 :**నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లో జాతీయ రహదారి ప్రక్కన గల జర్నలిస్ట్ కాలనీలో నూతనంగా నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ కు నిధులు మంజూరు చేయాలని శుక్రవారం జిల్లా ఇంఛార్జి మంత్రి సీతక్క కు ముధోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు షఫీఉల్లాఖాన్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. మంత్రి బాసర పర్యటన ముగించుకుని నిర్మల్ కు వేళు ్తుండగా.. ముధోల్ గురుకుల పాఠశాల దగ్గర మంత్రి కొంతసేపు వాహనం ఆపారు. దీంతో జర్నలిస్టులు కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కోలేకర్ పోతాజీ , మహేందర్ గౌడ్,ఓమేష్, మురళి గౌడ్, రాజేశ్వర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్యపు నీడలో విద్యుత్ సిబ్బంది...?



**నిర్మల్ ప్రతినిధి ( మన వెలుగు ) డిసెంబర్ 13 :**మండలంలో పలు గ్రామాల్లో విద్యుత్ సిబ్బంది నిర్లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఆరోపణలు చేస్తున్నారు. దీనికి నిదర్శనమే ముధోల్ మండలంలోని రాంటేక్ గ్రామంలో పలు ఇళ్లకు ఇచ్చిన విద్యుత్ కనెక్షన్లు. వంగి ఉన్న విద్యుత్ స్థంభం నుండి కొండిలుగా వేసి మీటర్ లకు కనెక్షన్ లు ఇచ్చారు. గత ఎన్నో రోజులుగా స్థంభం ఇలానే ఉన్న విధులు నిర్వహించే లైన్ మెన్ చూసి చూడనట్టుగా ఉంటాడని గ్రామస్తులు వాపోతున్నారు. ఇలా నిర్లక్ష్యంతో విధులు నిర్వహిస్తే ప్రజల ప్రాణాలతో చెలగాటమాడినట్టే. అంతే కాకుండా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ పిచ్చి మొక్కల తీగలు ఒక వలయంలా ఏర్పడి ఆ ట్రాన్స్ ఫార్మర్ కనబడని పరిస్థితిలో ఉంది. ట్రాన్స్ ఫార్మర్ గద్దె సైతం కూలే దశలో ఉంది. ఎవరైనా అనుకోకుండా ట్రాన్స్ ఫార్మర్ పరిసర ప్రాంతాల వద్దకు వెళ్తే వారి ప్రాణాలకు ముప్పే. ఇదే విషయం మండల ఏఈ శ్రీకాంత్ ను అడగగా గ్రామానికి వెళ్లి చూసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

## అనాధ ఆశ్రమ నిర్మాణ పనులు ప్రారంభించమని మంత్రి సీతక్క కు వినతి

**ముధోల్ ( మన వెలుగు ) డిసెంబర్ 13 :**బాసర పుణ్యక్షేత్రానిక విచ్చేసిన తెలంగాణ మంత్రి వర్యులు శ్రీమతి దనసరి అనసూయ సీతక్క గారిని కల్సి భైంసాలో మాజీ ఎమ్మెల్యే జి ,విఠల్ రెడ్డి సహకారంతో 50 లక్షలు శాంక్షన్ అయిన అనాధ ఆశ్రమ నిర్మాణ పనులు ప్రారంభించాలని మా అమ్మానాన్న ఫౌండేషన్ ఆధ్వర్యం లో చైర్మన్ యం ఆంజనేయులు వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో డీసీసీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు ,కుచాడి శ్రీహరి రావు , మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి, నారాయణ రావు పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## బీరకాయలను తినడం లేదా.. అయితే ఈ లాభాలను మీరు కోల్పోతారు..!

మార్కెట్‌లో మనకు రకరకాల కూరగాయలు అందుబాటులో ఉంటాయి. వాటిల్లో బీరకాయలు కూడా ఒకటి. బీరకాయలను చాలా మంది అంత ఇష్టపడరు. బీరకాయలతో మనం రకరకాల కూరలు చేసుకోవచ్చు. మార్కెట్‌లో మనకు రకరకాల కూరగాయలు అందుబాటులో ఉంటాయి. వాటిల్లో బీరకాయలు కూడా ఒకటి. బీరకాయలను చాలా మంది అంత ఇష్టపడరు. బీరకాయలతో మనం రకరకాల కూరలు చేసుకోవచ్చు. వీటితో పప్పు లేదా పచ్చడి చేసుకోవచ్చు. టమాటా లేదా శనగపప్పు వేసి వండి తినవచ్చు. బీరకాయలు రుచిగానే ఉంటాయి. కానీ వీటి రూపం కారణంగా వీటిని తినేందుకు కొందరు ఇష్టపడరు. అయితే బీరకాయలను తినడం వల్ల ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చు. బీరకాయల్లో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. బీరకాయలను రోజూ నేరుగా తినడం ఇష్టం లేకపోతే వాటిని జ్యూస్ చేసుకుని అయినా తాగవచ్చు. దీంతో అనేక లాభాలు కలుగుతాయి.బీరకాయల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. అందువల్ల వీటి జ్యూస్‌ను తాగితే ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. కడుపు నిండిన భావనతో ఉంటారు. దీని వల్ల ఆహారం తక్కువగా తింటారు. దీంతో బరువు తగ్గడం తేలికవుతుంది. బీరకాయల్లో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. జీర్ణవ్యవస్థ శుభ్రంగా మారుతుంది. గ్యాస్, అసిడిటీ, మలబద్దకం నుంచి ఉపశమనం లభిస్తుంది. కొందరికి సీజన్లతో సంబంధం లేకుండా ఎల్లప్పుడూ శరీరంలో వేడిగా ఉంటుంది. దీంతో ఎల్లప్పుడూ చర్మం పగులుతుంది. అయితే అలాంటి వారు రోజూ బీరకాయ జ్యూస్‌ను తాగుతుంటే ఫలితం ఉంటుంది. బీరకాయ మన శరీరానికి చలువ చేస్తుంది. అందువల్ల వీటి జ్యూస్‌ను తాగితే శరీరంలోని వేడి మొత్తం తగ్గిపోతుంది. అలాగే చర్మం కాంతివంతంగా మారి మృదువుగా, తేమగా ఉంటుంది. చర్మం పగలదు.బీరకాయల్లో జింక్, విటమిన్లు ఎ, సి సమృద్ధిగా ఉంటాయి. ఇవి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. చర్మం కాంతివంతంగా మారి యవ్వనంగా కనిపిస్తుంది. ముఖంపై ఉండే ముడతలు, మచ్చలు పోతాయి. బీరకాయల్లో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో హైబీపీ తగ్గుతుంది. ఫలితంగా గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

మన వెలుగు
MANA VELUGU TELUGU DAILY



## భారతదేశంలో అత్యంత అందమైన విమానాశ్రయాలు ఏవో తెలుసా?











ఒక్కోసారి గమ్యం కంటే ప్రయాణం చాలా అందంగా ఉంటుందని అంటారు. దేశంలో కొన్ని విమానాశ్రయాలు ఎంతో ఆందంగా, పర్యాటకులను ఆకర్షించేలా ఉన్నాయి. ఈ ప్రదేశాలకు ప్రయాణం చాలా సరదాగా, అందంగా ఉంటుంది. మీరు విమానాలలో ప్రయాణిస్తే, ఈ రోజు మనం భారతదేశంలోని కొన్ని అందమైన విమానాశ్రయాల గురించి తెలుసుకుందాం.

లెంగ్‌పుయ్ విమానాశ్రయం: లెంగ్‌పుయ్ విమానాశ్రయం మిజోరంలో ఉన్న చాలా అందమైన విమానాశ్రయం ఇది. ఈ ఎయిర్‌పోర్ట్ దాని అందానికి చాలా ప్రసిద్ధి చెందింది. ఈ విమానాశ్రయానికి సమీపంలో పెద్ద పర్వతాలు, పచ్చదనం అందరిని ఆకట్టుకుంటుంది.

లెంగ్‌పుయ్ విమానాశ్రయం: లెంగ్‌పుయ్ విమానాశ్రయం మిజోరంలో ఉన్న చాలా అందమైన విమానాశ్రయం ఇది. ఈ ఎయిర్‌పోర్ట్ దాని అందానికి చాలా ప్రసిద్ధి చెందింది. ఈ విమానాశ్రయానికి సమీపంలో పెద్ద పర్వతాలు, పచ్చదనం అందరిని ఆకట్టుకుంటుంది.

గగ్గల్ విమానాశ్రయం: హిమాలయ పర్వత శ్రేణుల ఒడిలో ఉన్న గగ్గల్ విమానాశ్రయం భారతదేశంలోని అందమైన విమానాశ్రయాలలో ఒకటి. ఈ విమానాశ్రయం ధర్మశాల నుండి 14 కిలోమీటర్ల దూరంలో 2525 అడుగుల ఎత్తులో ఉంది. ఈ విమానాశ్రయం అందాలను చూస్తుంటే మిగతా ప్రదేశాలన్నీ మర్చిపోతారు.

గగ్గల్ విమానాశ్రయం: హిమాలయ పర్వత శ్రేణుల ఒడిలో ఉన్న గగ్గల్ విమానాశ్రయం భారతదేశంలోని అందమైన విమానాశ్రయాలలో ఒకటి. ఈ విమానాశ్రయం ధర్మశాల నుండి 14 కిలోమీటర్ల దూరంలో 2525 అడుగుల ఎత్తులో ఉంది. ఈ విమానాశ్రయం అందాలను చూస్తుంటే మిగతా ప్రదేశాలన్నీ మర్చిపోతారు.

ర్ సావర్కర్ అంతర్జాతీయ విమానాశ్రయం, పోర్ట్ బ్లెయిర్: ఇది అండమాన్ -నికోబార్ దీవుల్లో ప్రధాన విమానాశ్రయం. ఇది దాని రాజధాని పోర్ట్ బ్లెయిర్‌లో ఉంది. దీనిని పోర్ట్ బ్లెయిర్ విమానాశ్రయం అని కూడా అంటారు. ఈ విమానాశ్రయం చుట్టూ చాలా పచ్చదనం ఉంటుంది. అటువంటి పరిస్థితిలో ఇక్కడ అందరిని ఆకట్టుకునేలా ఉంటుంది.

వీర్ సావర్కర్ అంతర్జాతీయ విమానాశ్రయం, పోర్ట్ బ్లెయిర్: ఇది అండమాన్ -నికోబార్ దీవుల్లో ప్రధాన విమానాశ్రయం. ఇది దాని రాజధాని పోర్ట్ బ్లెయిర్‌లో ఉంది. దీనిని పోర్ట్ బ్లెయిర్ విమానాశ్రయం అని కూడా అంటారు. ఈ విమానాశ్రయం చుట్టూ చాలా పచ్చదనం ఉంటుంది. అటువంటి పరిస్థితిలో ఇక్కడ అందరిని ఆకట్టుకునేలా ఉంటుంది.

కుషోక్ బకులా రిన్‌పోచే విమానాశ్రయం, లడఖ్: ఇది ప్రపంచంలోని ఎత్తైన విమానాశ్రయాలలో ఒకటి. ఇది సుమారు 3256 మీటర్ల ఎత్తులో ఉంది. ఈ విమానాశ్రయం నుండి చుట్టుపక్కల ప్రదేశాలు చాలా అందంగా ఉంటాయి. చూపురులను ఎంతగానో ఆకట్టుకుంటాయి. ఈ విమానాశ్రయం దాని అందమైన దృశ్యాల కారణంగా పర్యాటకులలో చాలా ప్రసిద్ధి చెందింది. ఈ ప్రాంతం చుట్టూ ఉన్న మంచుతో కప్పబడిన పర్వతాల అందమైన దృశ్యాలను మీరు చూడవచ్చు.

కుషోక్ బకులా రిన్‌పోచే విమానాశ్రయం, లడఖ్: ఇది ప్రపంచంలోని ఎత్తైన విమానాశ్రయాలలో ఒకటి. ఇది సుమారు 3256 మీటర్ల ఎత్తులో ఉంది. ఈ విమానాశ్రయం నుండి చుట్టుపక్కల ప్రదేశాలు చాలా అందంగా ఉంటాయి. చూపురులను ఎంతగానో ఆకట్టుకుంటాయి. ఈ విమానాశ్రయం దాని అందమైన దృశ్యాల కారణంగా పర్యాటకులలో చాలా ప్రసిద్ధి చెందింది. ఈ ప్రాంతం చుట్టూ ఉన్న మంచుతో కప్పబడిన పర్వతాల అందమైన దృశ్యాలను మీరు చూడవచ్చు.

దబోలిమ్ విమానాశ్రయం, గోవా: ఈ విమానాశ్రయాన్ని గోవా అంతర్జాతీయ విమానాశ్రయం అని కూడా అంటారు. ఈ విమానాశ్రయం దబోలిమ్ గ్రామంలో ఉంది. ఈ విమానాశ్రయం సముద్ర తీరంలో ఉంది. దాని స్థానం కారణంగా ఇది భారతదేశంలోని అందమైన విమానాశ్రయాలలో ఒకటిగా పరిగణిస్తారు.

దబోలిమ్ విమానాశ్రయం, గోవా: ఈ విమానాశ్రయాన్ని గోవా అంతర్జాతీయ విమానాశ్రయం అని కూడా అంటారు. ఈ విమానాశ్రయం దబోలిమ్ గ్రామంలో ఉంది. ఈ విమానాశ్రయం సముద్ర తీరంలో ఉంది. దాని స్థానం కారణంగా ఇది భారతదేశంలోని అందమైన విమానాశ్రయాలలో ఒకటిగా పరిగణిస్తారు.

# 'ప్రార్థనా స్థలాల్లో సర్వే చేపట్టరాదు..' సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు



**న్యూఢిల్లీ:** దేశవ్యాప్తంగా ప్రార్థనా స్థలాల్లో ఎట్టి పరిస్థితుల్లో సర్వే చేయరాదని సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రార్థనా స్థలాల చట్టంపై రెండు వారాల్లో అఫిడవిట్ దాఖలు చేయాలని కేంద్రాన్ని కోరింది. కింది కోర్టులు కూడా ప్రార్థనా స్థలాల్లో సర్వేకు ఎలాంటి ఆదేశాలు ఇవ్వరాదని సుప్రీంకోర్టు ఆదేశించింది.ప్రార్థనా స్థలాల చట్టంపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. దేశం లోని అన్ని ప్రార్థనా స్థలాల్లో వెంటనే సర్వేలు నిలిపివేయాలని అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. అంతేకాకుండా ఆలయాలు , మసీదుల్లో సర్వేపై ఎలాంటి కొత్త కేసులను విచారణకు స్వీకరించరాదని దేశం లోని అన్ని కోర్టుకు సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చింది. 1991 ప్రార్థనాస్థలాల చట్టంపై సుప్రీంకోర్టులో కీలకవాదనలు జరిగాయి. చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్, కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసుపై విచారణ జరిపింది. మతపరమైన అంశాల్లో ఆదేశాలు నిలిపివేయాలని కోర్టు ఆదేశించింది. ప్రార్థనా స్థలాలపై ఉన్న పెండింగ్ కేసుల విషయంలో కూడా సుప్రీంకోర్టు ఆదేశాలిచ్చింది. కోర్టులు ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని స్పష్టం చేసింది.

సుప్రీం ఇచ్చిన తాజా ఆదేశాలను హిందువుల తరపున వాదిస్తున్న అనేక మంది లాయర్లు వ్యతిరేకించారు. తమ వాదనలు వినకుండా ఆదేశాలు ఇవ్వొద్దు అని కోరారు. ప్రార్థనా స్థలాల అంశంపై నాలుగు వారాల్లో అఫిడవిట్ దాఖలు చేయాలని కేంద్రానికి సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఇలాంటి కేసుల్లో పార్టీలుగా ఉన్నవాళ్లకు మరో నాలుగు వారాల అదనపు సమయాన్ని సుప్రీంకోర్టు కేటాయించింది. అశ్విని ఉపాధ్యాయ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ జరిపింది. ప్రార్థనా స్థలాల చట్టం లోని 2,3, 4 సెక్షన్లను తొలగించాలని అశ్విని ఉపాధ్యాయ పిటిషన్ వేశారు. ఉత్తరప్రదేశ్ లోని సంబాల్ జామా మసీదులో సర్వే వివాదం, మథుర శ్రీకృష్ణ జన్మభూమి వివాదం వేళ సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది.

# కదల్లేకపోతున్నా.. ఆరోగ్యం క్షీణిస్తోంది.. ఫించన్ ఇవ్వండి

**న్యూఢిల్లీ:** 'నేను పాండవని జానపద గాయని తిజాన్ బాయిని..' అంటూ దీనంగా రాసిన లేఖ దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. దేశంలోనే ప్రతిష్టాత్మక పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మవిభూషణ్ అవార్డులు పొందిన అంతర్జాతీయ కళాకారిణి తిజాన్ బాయి, మహాభారత ఇతిహాసంలోని పాండవుల కథలను సాంప్రదాయక గాన శైలిలో పాడారు. పాండవని శక్తివంతమైన మనోహరమైన ప్రదర్శనలకు పేరుగాంచిన తీజన్ బాయి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆమె ఆర్థిక పరిస్థితి క్షీణించింది. రోజు రోజుకీ ఆమె ఆరోగ్యం క్షీణిస్తోంది. అయితే ప్రభుత్వం నుంచి అందాల్సిన పింఛన్ గత 9 నెలలుగా రావడం లేదు. దీంతో ఆమె చికిత్సపై కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. ఈ మేరకు జానపద గాయని తీజన్ బాయి స్వయంగా ప్రభుత్వానికి లేఖ రాశారు.తీజాన్ బాయి గత కొన్నేళ్లుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని తీజన్ బాయి కుటుంబ సభ్యులు తెలిపారు. గత రెండు రోజుల నుంచి ఆమెకు బీపీ కూడా పెరిగింది. అయితే చికిత్స చేయించేందుకు ఆర్థిక స్తోమత లేక కుటుంబసభ్యులు నానావస్థలు పడుతున్నారు. దీనికి తోడు గత మార్చి నుంచి రూ.5వేలు పింఛను అందలేదు. ఇన్ని నెలలుగా పింఛన్ రాకపోవడంతో సరైన వైద్యం చేయించలేకపోతున్నామని కుటుంబసభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలోనే తీజాన్ బాయి పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. అయితే రాయ్‌పూర్‌లోని సాంస్కృతిక శాఖకు లేఖ ఇంకా చేరలేదు. ఆమెకు చికిత్స అందించేందుకు ప్రత్యేక వైద్యుల బృందాన్ని నియమించామని, అయితే వారు కూడా సక్రమంగా రావడం లేదని, అప్పుడప్పుడు మాత్రమే వస్తున్నారని కుటుంబ సభ్యులు చెబుతున్నారు.

ఈ క్రమంలోనే మరోసారి కలెక్టర్‌కు ఇచ్చిన దరఖాస్తులో, "నేను పాండ్వానీ జానపద గాయని పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మవిభూషణ్ శ్రీమతి తీజన్ బాయి, వయస్సు 78 సంవత్సరాలు, ఛత్తీస్‌గఢ్‌లోని గనియారి, జిల్లా దుర్గ్‌కు చెందిన వారు. గత రెండు సంవత్సరాలుగా పక్షవాతం కారణంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నాను. మధుమేహం, ఇతర వ్యాధుల కారణంగా నడవలేకపోతున్నాను. దినచర్యను బెడ్‌పై మాత్రమే చేయవలసి వస్తుంది. వృద్ధాప్యం, అనారోగ్య కారణాల వల్ల స్టేజ్ ప్రజెంటేషన్ ఇవ్వలేకపోతున్నాను. దీంతో తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాను. కుటుంబం, ఢిల్లీ సంగీత నాటక అకాడమీ కళాకారుల మద్దతుతో చికిత్స కష్టంగా జరుగుతోంది. ప్రస్తుతం, నా కొడుకు చనిపోవడంతో కుమార్తె భర్త అల్లుడు మీద ఆధారపడి ఉన్నాను. అతని పొదుపు కూడా చికిత్స కోసం ఖర్చు చేయాల్సి వస్తోంది. ఆర్థిక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. మందులు కొనుక్కోలేక వైద్యం చేయించుకోలేకపోతున్నాను. కావున, దయచేసి నా జీవనం, చికిత్స కోసం కళాకారులకు ఇచ్చే పెన్షన్, నెలవారీ సహాయం మొత్తాన్ని ఆమోదించవలసిందిగా వినమ్రంగా అభ్యర్థిస్తున్నాను." అంటూ పాండ్వానీ జానపద గాయని తీజన్ బాయి లేఖలో పేర్కొన్నారు.డిసెంబర్ 10వ తేదీన తన నివాసానికి వచ్చిన రాయ్‌పూర్‌లోని సాంస్కృతిక శాఖ అసిస్టెంట్ గ్రేడ్-2 రాబర్ట్‌సన్ దాస్‌కు తీజన్ బాయి ఈ దరఖాస్తును





అందించారు. తీజాన్‌బాయి తన పాండ్వానీ గానంతో ప్రపంచాన్ని మైమరిపిచారు. సొంత రాష్ట్రం ఛత్తీస్‌గఢ్ తోపాటు భారతదేశానికి కీర్తి తీసుకువచ్చారు. అయితే ప్రస్తుతం గత రెండేళ్లుగా పక్షవాతం రావడంతో మంచంపై నుంచి లేచి నడవలేకపోతున్నారు. కనీస మాట్లాడలేకపోతున్నారు. తన కోడలు వేణు చేతిరాతతో రాసిన దరఖాస్తుపై బొటన వేలి ముద్ర వేసి అధికారికి విజ్ఞప్తి చేశారు.

ఈ లేఖ తర్వాత, సాంస్కృతిక శాఖ ప్రతినిధులు కోడలు వేణు నుండి ఇప్పటివరకు తీజన్ చికిత్సకు అయిన ఖర్చుల గురించి సమాచారం తీసుకున్నారు. చికిత్సకు సంబంధించిన పత్రాలు, మందుల కొనుగోలుకు సంబంధించిన ఒరిజినల్ బిల్లులను కూడా అధికారులు అడిగారు. దీంతో పాటు ఆదాయ ధృవీకరణ పత్రం, అఫిడవిట్, ఇతర ముఖ్యమైన పత్రాలను కూడా సిద్ధంగా ఉంచుకోవాలని కోరారు.. ఇక ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ రిచా ప్రకాష్ చౌదరి స్పందించారు. తీజాన్ బాయి ఆరోగ్యం క్రమంగా మెరుగుపడుతుందని, ఆమెకు గత 9 నెలలుగా పింఛను అందడం లేదని తెలిపారు. ఇప్పుడు అది కూడా అందుబాటులోకి రానుంది. వీరికి ప్రభుత్వం నుంచి రూ.50 వేలు ఆర్థిక సాయం అందజేస్తామన్నారు. ఆమె ఆరోగ్యంపై శ్రద్ధ వహించేందుకు హెల్త్ టీమ్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. రోజూ వెళ్లి ప్రత్యేక వైద్యునితో ఫిజియోథెరపీ చేయిస్తామన్నారు. తీజాన్ బాయికి పింఛను వస్తోందని, మధ్యలో ఆమె ఖాతాలో ఏదో సమస్య ఉందని, ఇది పరిష్కరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర తెలిపారు.

# ఇదో రియల్ నాగిని.. తన జంట పాముని చంపేసిన యువకుడిని వెంటాడి కాటేస్తున్న పాము..



**న్యూఢిల్లీ:** పాము పగ సైన్స్ కు నమ్మకానికి సంబంధించిన వాదనలు, ప్రతి వాదనలు జరుగుతూనే ఉన్నాయి. తాజాగా ఉత్తరప్రదేశ్‌లోని హర్దోయ్‌లో ఓ విచిత్రమైన సంఘటన వెలుగులోకి వచ్చింది. ఇక్కడ ఓ పాము ఓ యువకుడిని వేధిస్తోంది. ఒకే పాము తమ కుమారుడిని నాలుగుసార్లు కాటేసిందని యువకుడి కుటుంబీకులు పేర్కొన్నారు. ఈ పాము కాటు ఘటన ఆ ప్రాంతమంతా చర్చనీయాంశంగా మారింది.ఇదో రియల్ నాగిని.. తన జంట పాముని చంపేసిన యువకుడిని వెంటాడి కాటేస్తున్న పాము..పాములు పగబడతాయని..తమా ప్రతీకారం తీర్చుకునే వరకూ మనుషులను వెంటాడి వేధిస్తాయని కథలు విని ఉంటారు. సినిమాల్లో చూసి ఉంటారు. అయితే ఇలాంటి నిజమైన సంఘటన ఉత్తరప్రదేశ్‌లోని హర్దోయ్ నుంచి వెలుగులోకి వచ్చింది. ఆ గ్రామంలోని ఒక యువకుడు కర్రతో పొలంలోని జంట పాములపై దాడి చేశాడు. అయితే ఈ దాడిలో గాయ పడకుండా ఒక పాము పారిపోయింది. మరొక పాము చనిపోయింది. అప్పటి నుంచి పారిపోయిన పాము కర్రతో దాడి చేసిన యువకుడిని పదే పదే కాటేస్తూనే ఉంది. ఇప్పటి వరకు ఆ పాము యువకుడిని నాలుగు సార్లు కాటు వేసింది. దీంతో యువకుడు.. అతని కుటుంబసభ్యులు భయాందోళనకు గురవుతున్నారు.పాము భయంతో ఆ యువకుడు సొంత గ్రామం విడిచి బంధువుల ఊరికి వెళ్ళిపోయాడు. అయితే కొన్ని నెలలకు తిరిగి రాగానే పాము ఆ యువకుడిని మళ్లీ కాటు వేసింది. ఇది సవాజ్‌పూర్ కొత్వాలిలోని దేవ్‌పూర్ గ్రామానికి చెందినది. ఇక్కడ నివసించే ఆనంద్ లాల్ కుమారుడు చంద్రశేఖర్ (18) నాలుగు సార్లు పాము కాటుకు గురయ్యాడు. కొద్దిరోజుల క్రితం పొలంలో ఉన్న ఒక జంట పాములను కర్రతో కొట్టానని.. అప్పుడు ఒక పాము చనిపోయిందని.. మరొక పాము పొదల్లో దాక్కుందని చంద్రశేఖర్ చెప్పాడు.అయితే పాముని కొట్టిన విషయాన్నీ చంద్రశేఖర్ మరచిపోయాడు. అయితే పాము మాత్రం తమపై దాడి చేసిన చంద్ర శేఖర్ ని మరచిపోనట్లు ఉంది.. సమయం కోసం చూసింది. ఆగస్టు 29న పొలానికి వెళ్తుండగా దారిలో పాము కాటేసింది. వెంటనే వైద్య కళాశాలలో చికిత్స పొంది ఆరోగ్యవంతుడయ్యాడు. అక్టోబరు 15న చంద్ర శేఖర్ ఇంట్లో నిద్రిస్తుండగా పాము మళ్ళీ కాటు వేసింది. అప్పుడు మాత్రం చంద్ర శేఖర్ పరిస్థితి విషమం అయింది. దీంతో వైద్యులు లక్నోకు తరలించి చికిత్స అందించారు. కోలుకున్న తర్వాత చంద్ర శేఖర్ తన కుటుంబ సభ్యులకు తను పాముని కొట్టడం.. చనిపోవడం గురించి సమాచారం అందించాడు.కుటుంబ సభ్యులు అతనిని గ్రామం నుంచి బంధువుల వద్దకు పంపారు. అక్కడ అతను నెల రోజుల పాటు ఉండి తిరిగి వచ్చి పొలాలకు వెళుతుండగా.. నవంబర్ 21న మూడోసారి పాము కాటు వేసింది. ఈసారి కూడా సకాలంలో వైద్యం అందడంతో ప్రాణాలతో బయటపడ్డాడు. ఆ తర్వాత కుటుంబ సభ్యులు చంద్ర శేఖర్ కు కాపలాగా ఉండి.. దోమతెరలో పడుకోబెట్టడం మొదలుపెట్టారు, అయితే డిసెంబర్ 3న ఇంట్లో దోమతెరలో నిద్రిస్తున్న సమయంలో నాలుగోసారి పాము అతని వేలిపై కాటు వేసింది. వెంటనే హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. పదే పదే పాము దాడి చేయడంతో యువకుడితోపాటు అతని కుటుంబసభ్యుల్లో కలకలం రేగుతోంది.